విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు

శుక్రవారం 31, అక్టోబరు 2025

433 హెక్టార్లలో పంట నష్టం

- మొంథా తుఫాన్ పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేశాం

- వ్యవసాయ శాఖ ఎడి సత్యవతి

విశాలాంధ్ర-సాలూరు : మెంథా తుఫాన్ వలన సాలూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న సాలూరు,మక్కువ,పాచిపెంట మండలాలలో సుమారు 433 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేశామని వ్యవసాయ శాఖ ఏడి టి.సత్యవతి తెలిపారు. గురువారం ఉదయం బోరబంద పంచాయతీ కేంద్రం లో వరిపంట నష్టాన్ని కృషివిజ్ఞాన కేంద్రం నుండి వచ్చిన శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొంథా తుఫాన్ వలన ప్రత్తి, మొక్కజొన్న, వరి పంటలకు నష్టం కలిగిందన్నారు. అందులో అధికంగా మొక్కజొన్న 242 హెక్టార్లలో,138 హెక్టార్లలో వరి, 53 హెక్టార్లలో ప్రత్తికి నష్టం కలిగిందని ప్రాథమికంగా అంచనా వేశామని తెలిపారు. ముఖ్యంగా వరి పంట పాలుపోసుకునే దశలో ఉండడంతో గాలులు వీచినపుడు పంట నేలకొరిగిందన్నారు. నీటిలో మునిగి ఉండటంతో తిరిగి నిలబెట్టినప్పటికీ వెన్ను విరిగిపోవడం వలన పంట నష్టంగానే పరిగణిస్తామని తెలిపారు. ప్రత్తి పంటను రైతు ఏరివేతకు అవకాశం లేకుండా వర్షాలు పడటంతో పంట పడినప్పటికీ రైతులు రక్షించుకోలేక పోయారన్నారు. పాచిపెంట మండలంలో మొక్కజొన్నకు అధికంగా నష్టం వాటిల్లిందన్నారు. వాటిల్లిన నష్టాన్ని ప్రాథమిక అంచనా వేయమని ప్రభుత్వం సూచించిన మేరకు ఈరోజు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని వెల్లడించారు. రెండు రోజులలో నివేదికను సమర్పించమని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. సాలూరు మండలంలో సంపత రకం ధాన్యం నాటుతున్నారన్నారు. ఆరకం పంటలో చేను పొడవుగా పెరగడం తో పాటు వెన్నుబరువు ఉండి అధిక దిగుబడి వస్తుందని రైతులు ఆశతో నాటుతున్నారన్నారు. కానీ ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలలో చేను బరువు వలన త్వరగా నేలకొరుగుతుందని పేర్కొన్నారు. పంట నష్టాన్ని రికార్డులలో నమోదు చేసినట్లయితే వారి పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే సమయంలో సమస్య ఏర్పడుతుందని, అందుకే నష్టం నమోదు చేసినప్పుడు జాగ్రత్త వహించాలని సిబ్బంది కి సూచించామన్నారు. తడిచిన ధాన్యాన్ని కూడా మద్దతు ధర రేటుకే కొనుగోలు చేయమని మంత్రి సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఏఓ శిరీష, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

రోడ్ల మరమ్మతులు తక్షణం పూర్తి చేయాలి

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వం

- సిపిఐ జిల్లా కార్యదర్శి మన్మధరావు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్ల దుస్థితిపై సిపిఐ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాకాలం కారణంగా స్థానిక బైపాస్ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, రోజూ వందలాది మంది వాహనదారులు ప్రమాదాలకు గురౌతున్నారని, ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కె. మన్మధరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులతో కలిపి బైపాస్ రోడ్డు గుంతల వద్ద నీటిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా రహదారులు అత్యంత ప్రమాదకరంగా మారాయని, గత మూడు నెలలుగా అధికారులు ప్రజల విన్నపాలను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. రోడ్ల మరమ్మత్తు పనులు మొదలుపెట్టినా సగం దాకా వదిలేసి కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు రోజూ ప్రమాదాల భయంతో ప్రయాణాలు చేస్తున్నారని, ఇప్పటికే ద్విచక్ర వాహనదారులు అనేక ప్రమాదాలకు గురయ్యారని సిపిఐ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు గత మూడు నెలలు క్రితం విధి నిర్వహణలో వెళ్తున్న విశాలాంధ్ర విలేకరి అనంతరావు ఈ గుంతల వలన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలతో బయటపడి గాయపడి ఇప్పటివరకు కోలుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అన్ని రహదారులను మరమ్మత్తులు చేపట్టి రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని, లేదంటే సిపిఐ పార్టీ ప్రజలతో కలసి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు."ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలు ముఖ్యమా అని, ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ఒక్క ప్రాణం అయినా పోతే, దానికి పూర్తి బాధ్యత పాలకులదేనని" అన్నారు. పార్వతీపురం మండలంలోని ప్రధాన రహదారులను తక్షణ మరమ్మత్తులు చేపట్టాలని, గుంతలున్న రోడ్లపై తాత్కాలికంగా అయినా పూడిక పనులు చేయాలని, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై దర్యాప్తు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రత కోసం రాత్రిపూట లైటింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మౌనం వహించే ప్రభుత్వంపై ఎట్టిపరిస్థితుల్లోనూ ఊరుకోలేమని ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఈవి నాయుడు, ఆర్వీఎస్ కుమార్, కె. గోపి నాయుడు, సమితి సభ్యులు మర్రి సీతారాం, సింహాద్రి కిరణ్ కుమార్, ప్రసాదు, రాజు, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ నాయకులు వికాస్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ ఏ రి ది, లో ని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల ఈ వీ ఎ ం గోదామును కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తనిఖీ చేశారు. నెల వారీ తనిఖీలో భాగంగా గురువారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చింతలబెలగాం-గవరమ్మపేటల మధ్య ఏనుగులు గుంపు సంచారం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల చింతల బెలగాం గవరమ్మపేట పంచాయతీల పరిధిలో గజరాజులు తిష్ట వేసాయి. బుధవారం గవరమ్మపేట వెంకటరాజపురం చింతల బెలగాం గ్రామాల మధ్య సంచరించిన గజరాజుల గుంపు గురువారం చింతలబలగాం గవరమ్మపేట గ్రామాల మధ్య పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. దీంతో వరి అరటి పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఏనుగుల సంచారంతో ఎప్పుడు ఏంజరుగుతుందో తెలియని ఆందోళనతో రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఏనుగుల గుంపును ఇక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నదీ పరివాహక ప్రాంతాలను పరిశీలించిన తహాశీల్దార్, సిబ్బంది

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సువర్ణముఖినది ప్రవాహక గ్రామాల్లో గురువారం తహాసిల్దార్ ప్రసన్నకుమార్ డిప్యూటీ తహసిల్దార్ ఉమామహేశ్వరరావు రెవెన్యూ సిబ్బంది సందర్శించారు. తూఫాన్ వల్ల సువర్ణముఖినది ప్రవాహాన్ని గమనించి నదివైపు వెళ్లవద్దని సూచిస్తూ హెచ్చరిక బోర్డులను కూడా పెట్టామని తెలిపారు. తుపాన్ కారణంగా జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలకు 1700 దోమతెరల పంపిణీ

జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు 1700 దోమ తెరలను జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి గురువారం అందజేశారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా దోమతెరలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మలేరియా నివారణ చర్యల్లో భాగంగా వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో దోమ తెరలను అందించడానికి రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ప్రస్తుతానికి 1700 దోమ తెరలను జిల్లాకు రప్పించడం జరిగిందని అన్నారు. వీటిని వినియోగించడం ద్వారా దోమలు నుంచి సంక్రమించే మలేరియా, చికెన్ గున్యా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ డా. పి.శ్రీరాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.విజయ శాంతి, జిల్లా మలేరియా అధికారి వై.మణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో నష్టపోయిన కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటాం : మంత్రి

విశాలాంధ్ర-సాలూరు : మెంథా తుఫాన్ వలన నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, అధైర్యపడవద్దని మంత్రి సంధ్యారాణి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పునరావాస కేంద్రాలలో ఉన్న కుటుంబాలకు నిత్యావసర సరుకులను ప్రభుత్వం పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో ఉన్న వారు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోకూడదని అన్ని వసతులు కల్పించారన్నారు. అంతేకాకుండా నిత్యావసర సరుకులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 159 కుటుంబాలకు సహాయం అందించామని తెలిపారు. సాలూరు నియోజకవర్గంలో 79 కుటుంబాలు ఈ సహాయాన్ని పొందాయని వెల్లడించారు. సహాయంలో భాగంగా 25 కేజీల బియ్యం, పంచదార, పామ్ ఆయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు ఒక కేజీ చొప్పున అందిస్తున్నామన్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్నవారు తిరిగి తమ ఇళ్ళకు చేరుకునేవరకు ప్రభుత్వం ఎటువంటి లోటు లేకుండా సేవలను అందిస్తుందన్నారు. అత్యవసర సందర్భంలో ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి, తహాశీల్దారు నీలకంఠరావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో పంట నష్టం అంచనా...

విశాలాంధ్ర-సీతానగరం : వ్యవసాయ వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్, గ్రామ వ్యవసాయ సహాయకులు మండలంలోని గ్రామస్థాయిలో పర్యటనచేసి పంటనష్టం ప్రాథమిక అంచనా 29 ఎకరాలని తెలిపారు, మండలంలో కోటసీతారాం పురం, పెదఅంకాలం, గుచ్చిమి, జోగమ్మపేట గ్రామాలు వ్యవసాయ అధికారి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు సందర్శన చేసి నీటిఉధృతి ఎక్కువగా లేదని వరి పంట గింజ గట్టిపడి కోతకు సిద్ధంగా ఉండడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లలేదన్నారు, వరి పరిశీలనలో భాగంగా 33శాతం కన్నా పంట నష్టం తక్కువగా ఉన్నట్టు నిర్ధారణ చేసి రానున్న రోజుల్లో ఎండ ఎక్కగానే పణలు అరబెట్టాలని, మొలక మరియు రంగు మారకుండా 50గ్రాముల ఉప్పు లీటర్ నీటికి కలిపి పనలపై పిచకారి చెయ్యాలన్నారు. అలాగే వరిపంట వాలిన చోట నిలబెట్టమన్నారు.

గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా టూరిజం సీజన్ స్పోర్ట్స్

ఐటీడీఏ పీవో పవార్ సిప్నల్ జగన్నాథ్

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో నవంబర్ 1వ తేదీన మధ్యాహ్నాం రెండు గంటలకు పార్వతిపురం మన్యం టూరిజం సీజన్ స్పోర్ట్స్ కార్యక్రమం, గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా సీతంపేట ఎన్టీఆర్ అడ్వాంచర్ పార్కులో నిర్వహించుటకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ సిప్నల్ జగన్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్వతీపురం మన్యం జిల్లా ఇంచార్జ్ మంత్రి కింజరాపు. అచ్చం నాయుడు, గిరిజన శాఖ మంత్రి గుమ్మడ సంధ్యారాణి, పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొంటారని తెలిపారు. మెట్టుగూడ జలపాతం నుండి సీతంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హాట్ ఎయిర్ బెలూన్ ఎన్టీఆర్ పార్కులో ఎగరవేయడం జరుగుతుందని, పర్యాటకులకు ఆకర్షించే విధంగా పలు ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని పిఓ తెలిపారు.

మొంథా తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ సుబ్బారావు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మొంథా తుఫాన్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ టి. సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని మొంథా తుఫాన్ ప్రభావం వల్ల నివాస గృహాలు కోల్పోయిన కించుమండ, అరమ, లై గంట పంచాయితీల ఆయా గ్రామాల్లో గురువారం సందర్శించి, పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని బాధితులకు వారు భరోసా ఇచ్చారు. నష్టపోయిన బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి బాధితులకు తగిన నష్టపరిహారం అందిస్తామని బాధితులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ, పంచాయతీ అధ్యక్షులు అర్జున్, తూటంగి పంచాయతీ అధ్యక్షులు రాజకుమార్, మాజీ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు భాస్కరరావు, యువ నాయకులు గోవింద్, మధ్య రాజు, రామకృష్ణ, పంచాయతీ ఉపాధ్యక్షులు మహాదేవ్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డుపై విరిగిపడిన కొండచరియలు

ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

విశాలాంధ్ర-పాడేరు : మొంథా తుపాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాడేరు ఘాట్ వ్యూ పాయింట్ సమీపంలో బండ రాళ్లు విరిగిపడి రోడ్డు కొట్టుకు పోయింది ఘటన స్థలానికి శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు చేరుకుని పరిశీలించారు.కొండ చరియలు విరిగిపడి ప్రమాదానికి గురైంది కావున పాడేరు, చోడవరం వెళ్లే రాకపోకలకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ శాఖ, అటవీ శాఖ వారికి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కోరారు. రోడ్డు మరమ్మతులు చేసేంతవరకు చోడవరం, విశాఖపట్నం వచ్చి వెళ్లే ప్రయాణికులు ప్రయాణించకూడదని కోరారు.అధికారులు సూచనల మేరకు ప్రయాణికులు తూచ తప్పకుండా పాటించి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల రహదారి కష్టాలు వర్ణనాతీతం

నాలుగు రోజులుగా బాహ్య ప్రపంచాన్ని చూడని గిరిజనులు

విశాలాంధ్ర-కొయ్యూరు : ఖాఖాతంలో ఏర్పడిన మొంతా తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురవడంతో గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు రహదారి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. మండలంలో పి.మాకవరం, వెలగల పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గానుగుల, కిత్తాబు గ్రామాలకు వెళ్లే రహదారిలో ఉన్న కొండవాగు ఉధృతంగా ప్రవహించడంతో నాలుగు రోజుల నుండి ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులు బాహ్య ప్రపంచాన్ని చూడకుండా ఉన్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్నపై గ్రామాల్లో ప్రజలకు నిత్యవసర సరుకులు సైతం లేకపోవడంతో చిన్నపిల్లలతో అష్ట కష్టాలు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడిన రోగులను వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించలేక నాటు వైద్యంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఆ గ్రామాల్లో ఉన్న గిరిజనులు ఏ వస్తువు కొనాలన్న మైదాన ప్రాంతమైన కృష్ణ దేవి పేటకు వచ్చి కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు. కానీ కొండ వాగు ఉధృతి నేపథ్యంలో బయట ప్రాంతానికి రాలేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ కొండ వాగు పై వంతెన నిర్మించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు అనేక మార్లు వినతి పత్రాలు అందించిన ఎటువంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కిత్తాబు గ్రామానికి గత ప్రభుత్వంలో అప్పటి అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, కలెక్టర్ సుమిత్ కుమార్ అతి కష్టం పై చేరుకున్నారు. అప్పట్లోనే వంతెన రహదారి కష్టాలు గురించి తెలియజేశామని కానీ నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో పల్లెబాట పేరుతో రోడ్లు, వంతెనలు నిర్మిస్తున్నామని ప్రకటిస్తున్న ప్రజా ప్రతినిధులు తమ ప్రాంతంలోనున్న గిరిజనులు కష్టాలు తొలగించేందుకు గానుగల కాలువపై వంతెన కిత్తాబు రహదారి సౌకర్యం కల్పించి తమ కష్టాల నుండి గట్టెక్కించాలని గిరిజనులు కోరుతున్నారు.

వంతెన, రహదారి సమస్య పరిష్కరించాలి : వెలగల పాలెం సర్పంచ్ ఇరవాడ 'రత్నకుమారి'

వెలగలపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న కిత్తాబు ప్రజలు ఎదుర్కొంటున్న గానుగుల కాలువపై వంతెన, రహదారి నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు అనేక మార్లు వినతి పత్రాలు అందించామని కానీ ఆ సమస్య పరిష్కారానికి ఇప్పటికీ నోచుకోకపోవడం దారుణం అని సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు అధికారులు ఇప్పటికైనా స్పందించి గిరిజనులు కష్టాలు తొలగించేందుకు వంతెన రహదారి నిర్మించి గిరిజనులను ఆదుకోవాలని కోరారు.

ఘాట్ రోడ్డు రాకపోకలు నిషేధం : పోలీసు హెచ్చరిక

విశాలాంధ్ర-అనంతగిరి : మొంథా తుఫాన్ కారణంగా అనంతగిరి ఘాట్ రోడ్డు ప్రయాణాలను నిషేదించామని, స్థానిక ఎస్ఐ డి. శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు. ప్రతి ఒక్కరు సహకరించా లని, కోరారు. అలాగే గత మూడు రోజులు కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఘాట్ రోడ్డులోని చెట్లు నానిపోయి ఉంటాయని, ఏ సమయంలోనైనా విరిగిపడే ప్రమాదం ఉందని, కొండ చరియాలు జారిపడే అవకాశం ఉన్నందున ముందుస్తు చర్యల్లో భాగంగా ఘాట్ రోడ్డు ప్రయాణాలను నిషేదించమని, ప్రతి ఒక్కరు గమనించాలని మనవి చేసారు. ప్రజల ప్రాణరక్షణే పోలీస్ శాఖ ధ్యేయమని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో పోలీసు వారిని సంప్ర దించవచ్చునని ఆయన తెలిపారు డి. శ్రీనివాసరావు, ఎస్ఐ 9440904224

మండల పీహెచ్ హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్‌గా తలారి శోభన్‌బాబు

విశాలాంధ్ర- జి.మాడుగుల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని జి. మాడుగుల మండల బీహెచ్ హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్‌గా తలారి శోభన్ బాబు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ విధివిధానాలు తెలుసుకొని అందరికీ అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి సేవలందిస్తానని ఆయన తెలిపారు బీహెచ్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బయ్యపునేని వెంకటేశ్వర్లు నేషనల్ వైస్ ఛైర్మన్ రావులపల్లి తిరుపతయ్య నేషనల్ జనరల్ సెక్రటరీ పొదిలి పవన్‌కుమార్, నియమించారు. సంస్థ తరుపున హ్యూమన్ రైట్స్, అవినీతి నిరోధక సంస్థ టీమ్ తరుపున శోభన్ బాబు అభినందించారు.

అంతంతమాత్రంగా ఉన్న గృహాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండండి

ప్రజలకు పెదబరడ సర్పంచ్ గోపాల్ సూచన

విశాలాంధ్ర-చింతపల్లి : తుఫాను ప్రభావం వలన కురుస్తున్న వర్షాలు, వీస్తున్న ఈదురు గాలులకు అంతంత మాత్రంగా ఉన్న గృహాలలో ఉండడం ప్రమాదకరమని పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన మొంథా తుఫాన్ ప్రభావాన్ని పురస్కరించుకుని గురువారం పంచాయతీ పరిధిలోని లోతుగెడ్డ జంక్షన్, ఆచుట్టుపక్కల గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం వలన వీస్తున్న గాలులు, కురుస్తున్న వర్షాల వలన అంతంత మాత్రంగా ఉన్న ఇళ్లలో నివసించడం అపాయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.లక్ష్మీకుమార్, వీఆర్వో శ్రీను, వెల్ఫర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు 'తోడు' లోకులగాంధీ ట్రస్ట్ నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కొయ్యూరు : తుఫాన్ ప్రభావంతో ఇంటిని కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని రావణాపల్లి పంచాయతీ రేవడివీధి గ్రామానికి చెందిన మాదల గంగరాజు తాటాకిల్లు మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. దీంతో నిలువనీడ లేకుండా ఆర్థికంగా నష్టపోయిన కుటుంబ సభ్యులను తోడు ది లోకుల గాంధీ ట్రస్ట్ ప్రతినిధులు, బిజెపి నేతలతో కలిసి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం కూరగాయలు నిత్యవసర సరుకులను ట్రస్ట్ ప్రతినిధి ఉపాధ్యాయుడు లోకుల కిరణ్ ఆధ్వర్యంలో బిజెపి మండలాధ్యక్షుడు సంపరి శివకుమార్, టిడిపి మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ చంద్రరావు చేతుల మీదుగా 25 కేజీలు బియ్యం, వెయ్యి రూపాయలు విలువైన కూరగాయలు, కిరాణా మొదలైన నిత్యావసర పంపిణీ చేశారు. అదేవిధంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబీకులకు దుప్పటి, చీర, పంచె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చుల మంగతల్లి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి డి పద్మరాజు, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు ఎం.శ్రీను, ఎస్.వరలక్ష్మి , వనవాసి కళ్యాణ ఆశ్రమం జిల్లా ప్రతినిధి పొట్టిక జోగిరాజు, వెంకటేశ్వర్లు, అర్చకులు, గ్రామపెద్దలు తదితర పలువురు పాల్గొన్నారు.

కోతకు గురైన, రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

కాంట్రాక్టర్‌కు పంచాయతీ రాజ్ ఈఈ ఆదేశం

విశాలాంధ్ర-హుకుంపేట : తూపాన్ ప్రభావంతో రహదారులు కోతలకు గురైన రోడ్డు పనులు వెంటనే బాగు చేయటానికి చర్యలు తీసుకుంటామని పంచాయితీ రాజ్ ఈఈ తమర్చపడాల్ తెలిపారు. గురువారం మండలంలోని గత్తుం పంచాయితి కేంద్రం నుంచి గాలిపాడు గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు జరుగేతుంటే తూఫాన్ వలన రోడ్డు కోతకు గురైందని తెలిసి స్వయంగా తమ సిబ్బందితో గురువారం ఆయ న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయితి రాజ్ నిధులతో 2కోట్లు వరకు నిధులు మంజూరు చేసాయన్నారు. రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో తూపాన్ రావడంతో పనులు ఆగిపోయాయని అన్నారు. ఈ రోడ్డు పని చేయిస్తున్న కాంట్రాక్టు రోడ్డు పనులు ఇంకా పూర్తి చేయలేదు. కోతకు గురి అయిన వాటిని కూడా పూర్తి చేసేలా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ పనులు త్వరితగగతనే పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. మండలంలోని రోడులు తూఫాన్ వలన కోతలు అయిన ప్రతి రహదార్లు గుర్తించా లని సంబంధిత అధికారులకు ఆదేవించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎస్ సంజీవరావు సర్పంచ్ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డి కృష్ణమూర్తి నాయక్

విశాలాంధ్ర-పాడేరు : విధి నిర్వహణలో వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి కృష్ణమూర్తి నాయక్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రోగ్రాం అధికారులు, రిజర్వార్ వైద్యాధికారులు, అన్ని క్యాడర్లు వైద్య సిబ్బంది, మినిస్టరియల్ సిబ్బంది, నాలుగవ తరగతి సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆలసత్వం వహించరాదని, ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని, జిల్లావ్యాప్తంగా 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వేద్యాధికారులు సిబ్బంది వారి యొక్క వ్యక్తిగత సమస్యలు నేరుగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం పాడేరులో వచ్చి సమస్య తెలిప్పేట ప్పుడు తప్పనిసరిగా అనుమతి తీసుకొని ప్రతిరోజు సాయంత్రం 3:00నుండి 6:00 సమయంలోనే అనుమతి కలదని అన్నారు. జిల్లా పరిధి ప్రజలు వారి సమస్యలపై తెలిపేందుకు 7671868055 గల నెంబర్ కి నేరుగా ఫోన్ చేసి వారి సమస్యలు తెలుపవచ్చు అన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతలు వారే నిర్వర్తించాలని రోజువారి నిర్వహించిన విధులన్నీ ప్రత్యేక రికార్డులలో నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ నిర్ణీత సమయంలో కేటాయించిన బాధ్యతలు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆశ్రమ పాఠశాలను ఎంపీపీ సందర్శన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోని సోములగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం మండల ఎంపీపీ కారం లక్ష్మి సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మెనూ వాటి వివరాలు వారి సమస్యలు గురించి నేరుగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావచ్చు అని విద్యార్థులకు చెప్పడంతో పాటుగా... కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని, కూలి పనులు చేసి కష్టపడి చదివించే తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సోడి రమాదేవి, దారమ్మ, భద్రమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత కన్నీరు...!

- నేలకొరిగిన వరి చేను పంట
- నీట మునిగి, కుళ్ళిపోతున్న ధాన్యం గింజలు
- రైతాంగాన్ని ఆదుకోవడం ఎప్పుడో..?

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మొంథా తుఫాన్ మూలంగా వ్యవసాయ రంగం కోలుకోలేని స్థితికి వెళ్ళింది. చేతికి పంట అంది వచ్చే చివరి దశలో ఈదురు గాలులతో కూడిన వర్షం రైతుల నడ్డి విరిసింది. ఎకరా వరి పంట సాగుకు సుమారు 20 ,30 వేల రూపాయలు ఖర్చవుతుంది. పంట ఎటువంటి ప్రకృతి విపత్తులు, తెగుళ్లు ,రోగాలు లేకుండా పుష్కలంగా, సమృద్ధిగా పండితే ఎకరానికి అన్నదాతకు మిగిలేది పదివేలు మాత్రమే. ఇటువంటి వ్యవసాయ రంగాన్ని ఆధారంగా చేసుకొని ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల మేర ప్రతి ఏడాది ఖరీఫ్ లో వరి సాగు జరుగుతుంది. ఈ ఏడా ది ఖరీఫ్ సీజన్ చివరిలో వచ్చిన తుఫాన్ వ్యవసాయ రంగాన్ని, అటు రైతులను అప్పుల వైపు నెట్టింది. వందలాది ఎకరాల వరి పంట తుఫాను మూలంగా వీచిన ఈదురు గాలుల ప్రభావంతో నేలవలయి. ఇప్పటికే పంట పొలాల్లో పూర్తిస్థాయిలో నీరు సమృద్ధిగా ఉండడంతో, ఇటీవల కురిసిన వర్షాలు మూలంగా వరి పంట పొలాల్లో భారీ స్థాయిలో నీరు చేరింది. ఒక విధంగా ఈదురు గాలులకు వరి చేను నేల వాలడంతో,

ఆ నేలకొరిగిన ధాన్యం నీటిలో తడవడం వేరసి ,ఇంత కష్టపడి పండించిన పంట చేతికందకుండా పోయిందని అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. ఎమ్మార్ నగరం, ములగ, తాళ్ల బురిడీ గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో వరిచేలు పూర్తిగా నేలమట్ట మయ్యాయి. మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు అంచనాల ప్రకారం 19 ఎకరాల్లో వరి సాగు జరిగింది. ఇందులో 70 శాతం వరకు పంట చివరి దశలో ఉంది. ఈ పరిస్థితుల్లో వరి చేను ధాన్యం ఎన్నులు చెమ్మడము, పాలు తాగడం వంటి ప్రక్రియ జరుగుతాయి. ఈ ప్రక్రియలో నారుమళ్ళకు నీటి తేమశాతం (బురద) ఉంటే చాలు. గాని అకాల వర్షాలు మూలంగా వరి పొలాల్లో పెద్ద సంఖ్యలో నీరు నిల్వ ఉండిపోవడము, గాలులకు వరి ధాన్యం నేల వాడడం బాధాకరం. నేల వాలిన వరి చేను నీటిలో నాని పోవడంతో ఎక్కడికక్కడ ధాన్యము రంగు మారడమే కాకుండా, మొలకలు వచ్చే పరిస్థితి నెలకొంది. చాలావరకు పంట పొలాల్లో వరి చేను నేలవాలి దర్శనమిస్తుంది. వీటిని ఏం చేయాలో తెలియక రైతన్నలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. జరిగిన నష్టం పై ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేయకుండా రైతన్నకు భరోసా కల్పిస్తూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ త్వరగా చేపడితే కనీసం లాభాలు రాకపోయినా పెట్టిన పెట్టుబడులైన వస్తాయని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

క్షేత్రస్థాయి నివేదిక సిద్ధం చేస్తాం : మండల పరిధిలో అనేక పంచాయతీల్లో వరి పంట కొంతమేర తుఫాను ప్రభావానికి గురైందని, వరి చేను చివరి దశలో ఈదురుగాలులకు నేల వాడడంతో దిగుబడి తగ్గే అవకాశంతో పాటు ధాన్యం కూడా తడుస్తుందని ఈ విషయంలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను సిద్ధం చేస్తున్నామని ఏవో అశోక్ వెల్లడించారు. బాధిత రైతులు ఎంతమంది ఉన్నారో వారివారి పూర్తి వివరాలను పరిశీలనకు వచ్చేటప్పుడు సంబంధిత అధికారులకు వివరించాలని, కేవలం జరిగిన నష్టంపైనే ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తడిసిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లా అధికారులు సూచన మేరకు సమాచారం ఇస్తామని ఏ విషయంలో కూడా అన్న దాతలు అధైర్య పడద్దని భరోసా కల్పించారు.

ఉధృతంగా ప్రవహించే గెడ్డవాగులు దాటోద్దు

రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-డుంబ్రిగుడ: ఉధృతంగా ప్రవహించే గెడ్డవాగులను దాటోదని రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహించడం వల్ల కితలాంగి కాజ్వే కొంత కొట్టుకుపోవడంతో గురువారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల ఏకధాటిగా గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు గెడ్డవాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని చెప్పారు. దీంతో ఇదే కాజ్వేకి పోయే ఆయా గ్రామాల గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉధృతంగా కాజ్వే పైకి ప్రవహించే గెడ్డవాగులను దాటోదని చెప్పారు. అత్యవసరమైనప్పుడు ఆయా పంచాయితీల అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. పూర్తిగా గెడ్డవాగులు తగ్గుముఖం పడితేనే గెడ్డవాగులు ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు బయటకు రావాలన్నారు. తుపాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. వరద తాకిడికి కొంత కొట్టుకుపోయిన కాజ్వేకి మరమ్మత్తులు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాలు డైరెక్టర్ సుబ్బారావు, అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, అరకు పార్లమెంట్ టి యు ఎన్‌టియుసి స్వామి, మాజీ ఎంపీపీ దన్నే రావు, మాజీ సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు భాస్కరరావు, కించుమండ మాజీ సర్పంచ్ పొత్తి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్, అధికారులు మధ్య టెండరింగేనా!

- లబ్ధిదారులను నిండా ముంచిన కాంట్రాక్టర్లు
- ఇంజనీర్ వైఫల్యమా... కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా?
- చెరువును తలపిస్తున్న కాలనీ

విశాలాంధ్ర-దేవీపట్నం:పోలవరం నిర్వాసితుల పరిస్థితి అయోమయం పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం పోలవరం బ్యాక్ వాటర్ ను బూచిగా చూపి నిర్వాసితులను భయ బ్రాంతులను చేసి పొమ్మన కుండానే పొగబెట్టి తర్వాత వారి మానానా వారిని వదిలేసి ఆ తర్వాత ఎందుకు పనికి రాని నిర్వాసితులకు ఆమోదయోగ్యం కానీ స్థల సేకరణ చేసి ఆ స్థలాలో మీరు నిండా మరో ముంపు ఎదుర్కొని చూస్తూ ఏడవండి అంటూ వారిని వదిలేశారు. ఇందులో లాభ పడ్డాది ఎవరు ఎందుకు పనికిరాని లోతట్టు ప్రాంతాన్ని సేకరిస్తుంటే లబ్ధిదారులను పక్కదారి పట్టించి స్థలాన్ని ఆమోధించింది ఎవరు? లాభపడింది ఎవరు? అసలు ప్రభుత్వం ఇచ్చిన బ్లూ ప్రింట్ నిర్వాసితులకు కాంట్రాక్టర్ కు నిర్వాసితులకు అధికారులకు మధ్య జరిగినదేమిటి ఇప్పుడు అంతా ముంచేశారు అని గగ్గోలు పెడుతున్నారు ఏమి జరిగింది. నిర్వాసితుల పరిస్థితి పెనం మీద ది పొయ్యిలో పడ్డ చందం గా మారింది. వివరాల్లోకి వెళితే దేవీపట్నం పూడిపల్లి గ్రామాలకు గోకవరం శివారు గంగాలమ్మ గుడి సమీపంలో పునరావాసం కొరకు అధికారులు స్థల సేకరణ ను చేపట్టారు. అందులో కొంత భూమి విషయం లో రైతుకు ప్రభుత్వం మధ్య సయోధ్య కుదరక ఇంకా వివాదం లో నడుస్తుంది. అధికారులు వస్తారు కాంటాక్టర్ చెప్పింది వింటారు వెళతారు ఇందులో అసలైన లబ్ధిదారులు డమ్మీ లే. తీరా చూస్తే పెనం వెళ్లి పొయ్యిలో పడ్డట్టు అయింది నిర్వాసితుల పరిస్థితి ఏ పోలవరం ముంపు కారణం గా ఇంత దూరం వచ్చారో ఇక్కడ అదే పరిస్థితి. లోతట్టు ప్రాంతమైన గంగాలమ్మ గుడి వెనక ప్రాంతం లోతట్టు దై ముంథా తుఫాన్ పుణ్యమా అంటూ దాని అసలు రంగు బయట పడింది. అదంతా లోతట్టు ప్రాంతం నీరు చేరి సముద్రాన్ని తలపిస్తుంది. ఇప్పుడు నిర్వశితులందరు లబోదిబో మంటున్నారు.గోకవరం కృష్ణునిపాలెం లోని నిర్వాసితుల పరిస్థితి అటువంటిదే 18గ్రామాలకు ఇక్కడ పునరావాసం కల్పించారు. ఇంకా కొన్ని అలానే ఉన్నాయి. బడి గుడి లేక విద్యార్థులు పరాయి పంచనే తలదాచుకుంటున్నారు. ఇంకెన్నాళ్ళు అంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వం చెప్పింది ఒకటి చేస్తున్నది మరొకటి అన్నట్టు ఉంది. బ్లూ ప్రింటనే మార్చేసి అన్నీ తమకు అనుకూలంగా మార్చుకొని నిర్మించారు అనేది ప్రజలుఆరోపణలు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డక ప్రజల పరిస్థితి మారుతుందని ఆశించిన ప్రజలకు వేచి చూడాలి మరి ఇప్పటికే జిల్లాలు మారి ఏ జిల్లాకు చెందుతామో తమకే తెలియని పరిస్థితి నిర్వాసితుల్లో నెలకొంది. ఈ పరిస్థితుల్లో తమకు దిక్కేవరు అంటూ ప్రజలు లబో దిబో మంటున్నారు.

30 మంది వృద్ధులకు నేత్ర శస్త్ర చికిత్సలు

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డా. సూర్య కౌశిక్ పర్యవేక్షణలో జిల్లాలో ఇటీవల జరిగిన నేత్ర వైద్య శిబిరాలు కార్యక్రమంలో బాగంగా సచివాలయాల పరిధిలో వున్న గ్రామాలలో గతంలో నిర్వహించిన కంటి నేత్ర వైద్య శిభిరాలలో నేత్ర పరీక్షలలో కేటరాక్ట్ (అంతర కుసుమం) టేరిజియం (కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి బుధవారం ఉచితంగా శస్త్ర చికిత్సలను విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రిలో నిర్వహించామని మన్యం జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డా. జీరు నగేష్ రెడ్డి తెలిపారు. వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్ళజోళ్ళు, మందులు సౌకర్యాలు కల్పించామని చెప్పారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులకు పలు సూచనలు, జాగ్రతలు జీరు నగేష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యతగా తీసుకొని మాకు దగ్గర వుండి అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా. నగేష్ రెడ్డికి రోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి సిఓ రాజేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు గాను పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : ఆన్లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు గాను పార్వతీపురం మన్యం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సూపరింటెండింగ్ ఇంజినీర్ కె.మల్లికార్జునరావు స్థానిక సర్కిల్ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అత్యంత సులభమైన పద్ధతిలో విద్యుత్ బిల్లులు చెల్లించడానికి ఎపిఈపిడిసిఎల్ పలు యాప్‌ల ద్వారా మరియు సంస్థ వెబ్సైటు నుండి కూడా చెల్లించవచ్చని ఈ సందర్భంగా ఎస్ఈ తెలిపారు. అంతేకాక విద్యుత్ బిల్లు కింది భాగంలో క్యూఆర్ కోడ్ ఆ సర్వీస్‌కు మాత్రమే చెందుతుందని క్యూఆర్ కోడ్ ను కూడా స్కాన్ చేసి అత్యంత సులభతరంగా విద్యుత్ బిల్లు చెల్లించవచ్చని తద్వారా కాలంతో పాటు అదనపు చార్జీల భారం కూడా ఉండదని తెలిపారు. వినియోగదారులందరూ ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎంలతో పాటు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వేలట్స్, ద్వారా కూడా విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి నిరంతర విద్యుత్ పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈఈ (టెక్నికల్) పురుషోత్తం ఈఈ కె. గోపాలనాయుడు, డిఈఈ ఎం. రాజేంద్ర ప్రసాద్, డెప్యూటీ ఈఈ వి. రంగారావు, ఎఈ శంకర్రావు, పిఓ గంటి శ్రీనివాసరావుతో పాటు జెఏఓ బి.కె.వి ప్రసాదరావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయల సస్పెన్షన్లు ఎత్తి వేయాలి

విశాలాంధ్ర-బెలగాం : ఇటీవల పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఇద్దరు, మామిడిపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఒకరు, ఎర్రసామంత వలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఒక విద్యార్థి మృతి చెందిన సంఘటనపై ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ ఒక ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, ఎఎన్ఎం (కురుపాం) ఇద్దరు హెడ్ మాస్టర్లు (మామిడిపల్లి, ఎర్ర సామంతవలస) ఒక డెప్యూటీ వార్డెన్ (మామిడిపల్లి)ను, అలాగే కురుపాం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఎఎన్ఎంను సస్పెండ్ చేసారని తక్షణమే ఆ సస్పెన్స్ లను ఎత్తి వేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మౌళిక సదుపాయాలు లేక, పౌష్టికాహారం లేక, సమయానికి సరైన, మెరుగైన వైద్య సేవలు అందక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎఎన్ఎం లేక విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయారని అందుకు ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరైంది కాదని రంజిత్ కుమార్ వివరించారు. తక్షణమే గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో వసతి గృహాల్లో ఎఎన్ఎంలను నియమించాలని, కుక్, కమాటి వంటి పోస్టులు భర్తీ చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచి పౌష్టికాహారం అందించాలని, గిరిజన సంక్షేమ విద్యా సంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వెల్లడి
- గడసింగుపురం దంగభద్ర పంచాయతీలలో పర్యటన

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మండలంలో గల దంగభద్ర, గడసింగుపురం పంచాయతీలలో గురువారం మొంథా తుఫాన్ లో నష్టపోయిన రైతులకు అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ,మండల టిడిపి కన్వీనర్ జోగి బుజంగరావులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొంథా తుఫాను లో నష్టపోయిన రైతులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ఏ ఒక్కరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం ఆమె దంగ భద్ర వలసలో గల పునరావాసం ఉంటున్న తుఫాను బాధిత ఐదు కుటుంబాలకు ఆర్థిక రూపంలో ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చెక్కు 20 కిలోల బియ్యం తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు..అనంతరం దంగభద్ర గడ సింగు పురం గ్రామాల మధ్యఉన్న ఒమ్మిగడ్డను పరిశీలించిన ఆమె ఇక్కడ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడానికి ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టానని ఆయన సానుకూలంగా స్పందించారని తప్పక వంతెన నిర్మాణం ఖచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిణి ఆర్. విజయభారతితో కలసి మొంథా తుఫానులో పంట నష్టం జరిగిన వరి, జొన్న, పత్తి పంటలను పంట పొలాల వద్దకు వెళ్లి పంటలను పరిశీలించిన ఆమె పరిశీలించి పంట నష్టం జరిగిన వివరాలను ఆమెను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వై.విజయలక్ష్మి, ఎంపీడీవో కర్రి ధర్మారావు గృహ నిర్మాణ శాఖ ఏఈ ఉమామహేశ్వర రావు పశువైద్యాధికారి డాక్టర్ ఎన్ ముని కుమార్ బాబు జియ్యమ్మ వలస పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్.ప్రశాంత్‌కుమార్ పోలీస్ సిబ్బంది,కృషి విజ్ఞాన కేంద్రం రస్తా కుంటుభాయి సమన్వయకర్త డాక్టర్ ఎస్ ధ్రువ శాస్త్రవేత్తలు డాక్టర్ స్రవంతి డాక్టర్ విహారీలతోపాటు వివిధ శాఖల ఉద్యోగులతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

శక్తి టీంల అవగాహన

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం పార్వతీపురం సబ్ డివిజన్ ఎఎస్పీ అంకిత సురాన ఆదేశాల మేరకు పార్వతీపురం శక్తి టీమ్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది గురువారం పార్వతీపురంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం మరియు బాల్య వివాహం 1098, మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), మహిళా కానిస్టేబుళు (డబ్ల్యుపిసిస్) రామలక్ష్మి, నిర్మల, పద్మ, శక్తి టీం 1 మరియు 2 పాల్గొన్నారు.

మొంథా తుఫాన్‌తో నష్టపోయిన కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మొంథా తుఫాన్ బాధిత కౌలు రైతన్నలను ప్రభుత్వం తక్షణం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు డిమాండ్ చేశారు.నియోజక వర్గంలోని జనార్ధనవలస గ్రామంలో అయన పర్యటించి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో పాల్గొనిన అనంతరం గ్రామ కౌలు రైతులు అంతా కలిసి మొంథా తుఫాన్ విధ్వంసం కారణంగా తమ గ్రామంలో సుమారుగా వంద ఎకరాలు పంట నీటిపాలు అయిపోయి తీవ్ర నష్టం జరిగిందన్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వ్యవసాయ అధికారులు కౌలు రైతులు పంట నష్టం అంచనాలను వేసి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవావాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని అధికారులను కోరడం జరుగుతుందని తెలియచేసారు.

కుంగుతున్న కల్వర్టుపై భారీ వాహనాలు నిషేదిద్దాం

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి చౌడేపల్లి ప్రధాన రహదారిలో హిందూ స్మశాన వాటిక సమీపంలో ఉన్న కల్వర్టు ఇరువైపులా కోతకు గురవుతూ కుంగుతుండడం వలన ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో భారీ వాహనాలను తాత్కాలికంగా నిషేదిద్దామని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం జీకే వీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఇంజనీరింగ్ అధికారులు బాలకిషోర్, లోకేష్ లతో కలిసి కల్వర్టును సందర్శించిన వారు తాత్కాలికంగా చేపట్టవలసిన చర్యలపై ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. వారి సూచనల మేరకు కల్వర్టు క్రింది భాగం కోతకు గురైందని, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తే ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున భారీ వాహనాలను ఈ మార్గం గుండా తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించిన నేపథ్యంలో ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే ఆర్టీసీ సర్వీసును నిలిపి కల్వర్టు పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వర్టు పరిస్థితి ప్రమాద భరితంగా ఉండడం వలన భారీ వాహనాలైన గ్యాస్ సిలిండర్లు తీసుకువచ్చే లారీ లు, ఇసుక తరలించే ఐచర్ వ్యాన్ లు, ఆర్టీసీ సర్వీసులు, ఇతర భారీ వాహనాల రాకపోకలను ఈ మార్గంలో తాత్కాలికంగా నిషేధించాలన్నారు. ఈ పరిస్థితిని గమనించి ఉన్నతాధికారులు సరైన నిర్ణయం తీసుకుని కల్వర్టు మరమ్మత్తు లు చేసే వరకు వాహనదారులు సహకరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గెమ్మెలి సింహాచలం, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కొర్రిగడ్డ కాలువను అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-దేవీపట్నం:మండలంలోని దామన్నపల్లి -రంపచోడవరంల మధ్య ప్రధాన రహదారి లో వెలగపల్లి వద్ద ఉన్న కొర్రిగడ్డ ను మండల అధికారులు తహసీల్దార్, దేవీపట్నం ఎస్సై, మండల ప్రత్యేక అధికారి తమ సిబ్బందితో కలసి పరిశీంచారు. ఇటీవల మందా తుఫానుకు మండలంలో కొండ కాలువ లన్నీ పొంగి ప్రవహించాయి. వర్షాలు సందర్భంగా ఎక్కడ వారు అక్కడనే గంటల తరబడి ఉండి పోయిన పరిస్థితి. విషయం తెలుసుకున్న అధికారులు వాగు పరిస్థితిని తెలుసు కోనేందుకు గురువారం ప్రత్యేక అధికారితో కలసి కొర్రిగడ్డ కాలువ ను సందర్శించారు.

నిర్వాసితులు కోరుకున్నచోటే పునరావాసం కల్పించాలి : ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, వడ్డి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోలవరం నిర్వాసితులు కోరుకున్నచోటే పునరావాసం కల్పించాలని, అలానే వడ్డీగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో లోని బిసి కాలనీకి సంబందించిన కుటుంబాలను ఆర్ అండ్ ఆర్ లో చేర్చి నష్ట పరిహారం ఇవ్వాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్‌కు సర్పంచ్ సోడి నరసమ్మ, వైస్ ఎంపీపీ ముత్యాల భవాని, వైయస్సార్సీపీ నాయకులు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులు కొంతమంది తిరువూరు పరిసర ప్రాంతం కోరుతున్నారని, మరి కొంతమంది నిర్వాసితులు తాడువాయి, కొయ్యలగూడెం పరిసర ప్రాంతాలు కోరుతున్నారని... మెజారిటీ నిర్వాసితులు కోరుకునే చోటన పునరావాసం కల్పించాలని, చాల మంది నిర్వాసితులు కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల్లో పునరావాసం కోరుకుంటున్నారని ఐటీడీఏ పిఒని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా స్పందించిన ప్రాజెక్టు అధికారి కొయ్యలగూడెం పరిసర ప్రాంతంకి వెళ్లే వారి జాబితా రెడీ చేసుకొని ఉంచండి మేము అడిగిన్నప్పుడు మాకు ఇవ్వాలి అని ప్రజాప్రతినిధులకు సూచించారు. మీకు అనువుగా ఉంటుంది అని మీరు భావిస్తే ఆ ప్రాంతంలో ప్రభుత్వం కొనే రేటుకు భూమి వస్తే కోరుకున్నచోట పునరావాసం ఇవ్వటానికి ప్రభుత్వం వారికీ ఎటువంటి అభ్యంతరం లేదని ప్రాజెక్టు అధికారి వారు తెలియజేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు ముత్యాల గౌతం ప్రభాకర్, లొల్లా సుధాకర్ తదితరులు ఉన్నారు.

పాలకొండ జిల్లా కోసం నగర పంచాయతీ తీర్మానం చేయండి

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ జిల్లా కోసం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయాలని పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం నగర పంచాయతీ సమావేశ మందిరములో చైర్ పర్సన్ ఆకుల మల్లేశ్వరి కి కమిషనర్ రత్న రాజుకు కౌన్సిలర్స్‌కు వినతిపత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పాలకొండ జిల్లా సాధన సమితి గౌరవ అధ్యక్షుడు కనపాక చౌదరి నాయుడు అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడుతో కూడిన బృందం కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ పాలకొండను జిల్లాగా ప్రకటించేందుకు కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని విన్నవించారు జిల్లా కానిపక్షంలో పాలకొండను పాత శ్రీకాకుళం జిల్లాలో కలపాలని మీ అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు సాధన సమితి నాయకుల విన్నపం మేరకు చైర్పర్సన్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో కౌన్సిలర్స్ ఏకగ్రీవంగా తీర్మానానికి ఆమోదించారు విజ్ఞాపన పత్రం అందించిన వారిలో రూంకు రామకృష్ణ వెన్నపు వెంకటరమణ వెన్నపు శేఖర్ పట్టణ పెద్దలు సాధన సమితి సభ్యులు తదితరులు

వైద్యారోగ్యశాఖ నిర్దేశిత ఆరోగ్య కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేయడమే లక్ష్యం

డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : వైద్యారోగ్యశాఖ నిర్దేశిత ప్రతీ ఆరోగ్య కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బందితో గురువారం సమావేశమై వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో జూమ్ కాన్ఫరెన్స్ లో సమీక్ష జరిపారు. ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు,వైద్య సేవలపై నిర్దిష్టమైన సూచనలు చేశారు. ఆరోగ్యకేంద్రాల్లో జాతీయ నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలని, ప్రజారోగ్యం దృష్ట్యా నిర్దేశిత ఆరోగ్య కార్యక్రమాల ద్వారా మెరుగైన సేవలు అందించాలన్నారు. విధి నిర్వహణలలో జాప్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాతా, శిశు, టీకా కార్యక్రమాలు, కుటుంబ నియంత్రణ, కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ, అసంక్రమిత సంక్రమిత వ్యాదులు, కీటక జనిత వ్యాదుల నిర్మూలన కార్యక్రమాలు, టిబి, లెప్రసీ, స్కూల్, అంగన్వాడీ పిల్లల హెల్త్ స్క్రీనింగ్, అందత్వ నివారణ కార్యక్రమం, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య పరిజ్ఞానం పెంపొందించుట, గిరిజన ఆరోగ్య సంక్షేమం, కాలానుగుణ వ్యాదుల సమగ్ర నియంత్రణ, లింగ సమానత్వం, క్షేత్ర స్థాయి సందర్శనల ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవడం మొదలగు అంశాలపై పక్క కార్యాచరణతో మెరుగైన వైద్య సేవలందించి, ప్రగతి నివేదికల పురోగతికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యాలయ సిబ్బంది సకాలంలో నివేదికలను సమీకరణ చేయాలని,ప్రోగ్రాం అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ వై. విజయమోహన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ కెవిఎస్ పద్మావతి, ప్రోగ్రాం అధికారులు టి. జగన్ మోహనరావు, రఘు కుమార్, ఎం. వినోద్ కుమార్, కౌశిక్, వై. మణి, జె.నగేష్‌రెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ కామేశ్వరరావు, డిపిఓ లీలారాణి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ రహదారి సుగమం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రం రేఖపల్లి అంబేద్కర్ కాలనీలో పిచ్చిమొక్కలు విస్తరించి డ్రైనేజీ రాహదారులకు పిచ్చి మొక్కలు పెరగడంతో కాలనీలో నీటి ప్రవాహం నిలిచిపోయింది. ఈ పరిస్థితిని గమనించిన టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అచ్చిరాజు, తక్షణమే పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. పంచాయతీ కార్యదర్శి ఏవివి రమణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు వెంటనే స్పందించి డ్రైనేజీ పరిసరాల్లోని చెత్త, పిచ్చిమొక్కలను తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ చర్యతో కాలనీలో తిరిగి నీటి ప్రవాహం సజావుగా కొనసాగింది. సమయానుకూలంగా స్పందించిన అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాద భరిత కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి నుండి చౌడుపల్లి మీదుగా పాడేరు వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో హిందూ స్మశాన వాటిక చెంత ప్రమాద భరితంగా ఉన్న కల్వర్టు (వంతెన) పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసి వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రధాన రహదారిలో ఉన్న వంతెనలు, కల్వర్టులపై అల్లూరి జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే చింతపల్లి నుండి చౌడుపల్లి మీదుగా పాడేరు వెళ్లే ప్రధాన రహదారిలో అనేక వంతెనలు, కల్వర్టులు ప్రమాద భరితంగా తయారయ్యాయన్నారు. ఇందులో ముఖ్యంగా చింతపల్లి, చౌడుపల్లి గ్రామాల మధ్య హిందూ స్మశాన వాటిక వద్ద ఉన్న కల్వర్ట్ ఇరువైపులా కోతకు గురైందన్నారు. భారీ వాహనాలు తిరిగే ఈ మార్గంలో కల్వర్టు కుంగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. దీనిని పునర్ నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంజనీరింగ్ అధికారుల సూచనలతో భారీ వాహనాలను ఈ మార్గం గుండా నడపడాన్ని తాత్కాలికంగా నిషేదించాలన్నారు. భారీ వాహనాలు తిరిగి కల్వర్టు పూర్తిగా నష్టపోతే మండలంలోని వివిధ పంచాయతీలతో పాటు జీకే వీధి మండలానికి చెందిన పలు పంచాయతీలకు చెందిన వందలాది గ్రామాల ప్రజలకు చింతపల్లి వచ్చేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని అల్లూరి జిల్లా కలెక్టర్ ఈ కల్వర్టుపైనే గాక మిగిలిన వంతెనలు, కల్వర్టుల పై నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

తుఫాన్ నేపథ్యంలో పాముగండిలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-దేవీపట్నం : దేవిపట్నం మండలం పాముగండి పంచాయితీ దొనలంక గ్రామంలో ముంధా తుఫాన్ షెల్టర్ నందు సర్పంచ్ కోట్ల శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు డా.పి.వి.ఎల్.నీలిమచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, చిన్న పిల్లలకు, షుగర్, బీపీ పేటెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు నందు 85 మంది ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది ఎస్.వెంకటేశ్వర్లు లక్ష్మి, సంధ్య రేఖ, సరస్వతి, ఆశ ఆదిలక్ష్మి, ఓ ఎస్ రత్నాకర్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కలెక్టర్, జేసీ, ఎస్పీ, సబ్ కలెక్టర్ల ఆదేశాలు, సూచనలతో మొంథా తుపాన్ చర్యలు విజయవంతం

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్ర ప్రభుత్వం హుదూద్ తుపాన్ తరువాత మొంథాతుపానుపై ఏఐసాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకొని విస్తృతముగా ప్రచారం చేస్తూ రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో యంత్రాంగాన్ని అప్రమత్తంచేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవంతమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, జిల్లా ఇంచార్జి మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా మంత్రి సంధ్యారాణి, జిల్లాప్రత్యేకఅధికారి నారాయణ భరత్ గుప్తా ఆదేశాలు, సూచనలను సకాలంలో పార్వతీపురం మన్యం జిల్లాలో అమలుచేయడంలో జిల్లాలోని ఆ ఐదుగురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కీలకమైన పాత్రపోషించి జిల్లాలో అందరినీ అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ .ప్రభాకర్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి(ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, పార్వతీపురం), జిల్లాఎస్పీ ఎస్ వి మాధవ్ రెడ్డి,పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు ఆర్ వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్ (ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, సీతమ్మపేట)లు సమన్వయంతో పనిచేసి కీలకపాత్ర పోషించారు. వారితోపాటు జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత కూడా కీలకమైన పాత్ర పోషించారు. జిల్లా అధికార యంత్రాంగాన్ని, మండలఅధికార యంత్రాంగాన్ని, గ్రామ/వార్డు సచివాలయ అధికార యంత్రాంగాన్ని, పంచాయతీ సిబ్బందిని, పురపాలకసంఘాల అధికార యంత్రాంగాన్ని, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ,జిల్లాలో మొంథాతుపాన్ అప్రమత్తక చర్యల్లో వారంతా విజయవంతం అయ్యారు. దీంతో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా జిల్లాలోని ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తూ హర్షంవ్యక్తం చేయడం బుధవారం సీఎం వీడియో కాన్ఫరెన్స్లో తెలియజేయడం గమనార్హం. ఎప్పటికప్పుడు తుపాన్ అప్రమత్తతపై సమావేశాలు నిర్వహించడంతోపాటు, వీడియో కాన్ఫరెన్స్, ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, వాట్స్ అప్ ద్వారా సమాచారాన్ని సకాలంలో చేరవేస్తూ గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయివరకు అప్రమత్తం చేయడంలో వారు కీలకపాత్ర పోషించారు. వారి ఆదేశాల మేరకు ఎన్నడూలేనివిధంగా గ్రామస్థాయిలో పెద్దఎత్తున టామ్ టామ్ కార్యక్రమాలను నిర్వహించి అందరినీ తుఫానుపై అప్రమత్తం చేయడంలో విజయవంతమయ్యారు. శాఖలవారీగా లక్ష్యాలను నిర్దేశించి, ఎన్నడూలేని విధంగా అన్ని శాఖల పరిధిలో మాక్ డ్రిల్ నిర్వహించి అప్రమత్తం చేయడంలో తుఫాన్ ప్రభావం జిల్లాపై లేకుండా తగు చర్యలు తీసుకుని విజయవంతమయ్యారు. అన్ని శాఖల అధికారులు తుపాన్ ముందస్తు చర్యల కోసం సామాగ్రిని సైతం సిద్ధం చేసుకున్నారు. గ్రామ స్థాయిలో కీలకమైన రైతులకు కూడా వరి పంటపై పెద్దఎత్తున అవగాహన కల్పించి పంటపొలాల్లో వరిపంట నేలమట్టం కాకుండా ప్రత్యేక చర్యలను తీసుకోవడంలో వ్యవసాయశాఖ విజయవంతమైనది. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్,జిల్లా ఎస్పీ ఆదేశాలను,సూచనలను ప్రతిఒక్కరు పాటిస్తూ తుఫాన్ అప్రమత్తం చేయడంలో వారు మూడురోజులు అహర్నిశలు పనిచేయడం సర్వత్రా చర్చనీయాంశమైనది. జిల్లాలోని కీలకమైన బాస్‌లే రాత్రనకా, పగలనకా పనిచేసినప్పుడు మనమెందుకు పనిచేయకూడదూఅని ప్రతీఅధికారి ఆలోచనచేసి ప్రజలను అప్రమత్తం చేయడంలో విజయవంతమయ్యారు. మండలస్థాయిలో తహశీల్దార్, ఎంపిడిఓ, ఎస్ఐల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేసి మండల ప్రత్యేకఅధికారి పర్యవేక్షణలో వారంతా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ వారుతీసుకున్ననిర్ణయాలు, జిల్లా అధికార యంత్రాంగం ఇచ్చేనిర్ణయాలు, ఆదేశాలు, సూచనలు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగారు. అందరూ కలిసికట్టుగా ఉండి సమన్వయంతో పనిచేయడంవలన జిల్లాలో తుపాన్ అప్రమత్తతపై విజయం సాధించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి, సబ్ కలెక్టర్‌లు వైశాలి స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి హేమలతలు తెలిపారు. ఇటువంటి విపత్కర పరిస్థితులలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవచేస్తే వారు ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని తెలిపారు. ప్రజల సేవలకోసమే అధికారులు ఉన్నారని ప్రతిఒక్కరు గుర్తించుకోవాలని తెలిపారు. ప్రకృతి విపత్తుల వలన ఎటువంటి సమస్య వచ్చిన సమన్వయంతో సాధించవచ్చని, దీనికి ఇదే మంచి ఉదాహరణ అని గుర్తుచేశారు. స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి సహకారం, కంట్రోల్ రూమ్ నిర్వహణ,కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించిన ఉద్యోగులు, సిబ్బంది సహకారం కూడా గొప్పదన్నారు. తుపాన్ అప్రమత్తతపై విజయం సాధించిన మనం తుపాన్ పోస్ట్ డిజాస్టర్‌ను ఎదుర్కోవడం ప్రధాన కర్తవ్యమన్నారు.దీనిలో బాగంగా ముందుగా పంటల నష్ట పరిహారాన్ని అంచనా వేయడంపై జిల్లా, మండల, గ్రామ అధికారయంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్య నిల్వలను తొలగించి గ్రామాలను/ వార్డులను శుభ్రం చేయాలన్నారు. మంచినీరుపై దృష్టి సారించాలన్నారు.మట్టి గోడలు పాడైన, కూలిన వాటిని గుర్తించాలని, పశువులు, వ్యవసాయ నష్టాలను సంబంధిత అధికారులు జాప్యం లేకుండా అంచనాలను వేయాలన్నారు. సబ్ కలెక్టర్లు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు త్వరితగతిన అంచనాలను చేపట్టాలన్నారు. తహశీల్దార్లు, ఎంపీడీవోలు గ్రామాల్లో పర్యటించి నష్టాల అంచనా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలలో ప్రారంభించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధి కోసం అందరం కష్టపడి పని చేద్దామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఎన్నడూ లేని విధంగా పోలీస్ శాఖను అప్రమత్తం చేయడంలో విజయవంతమయ్యారు. మూడు రోజులపాటు ఆయన నిరంతర పర్యవేక్షణ వలన పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులు ఉండి విధులను నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను సైతం పక్కన పెట్టి తుపాన్ అప్రమత్తతపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలోని కీలకమైన ఆ ఆరుగురుఅధికారులు సమన్వయముతో పనిచేస్తూ తమను కూడా ముందుకు సాగేలా ఆదేశాలు, సూచనలు జారీచేసి తుఫాన్ తీవ్రత ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండి పనిచేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని పలువురు జిల్లా అధికారులు తెలిపారు.

ఇల్లు కోల్పోయిన బాధితులను కూటమి సభ్యులు పరామర్శ

విశాలాంధ్ర-జీకే వీధి : రింతాడ పంచాయతీ ఈదులబంధ, తీముల బంధ గ్రామాలలో ముంథా తుఫాను నేపథ్యంలో భారీ వర్షాల గాలుల ప్రభావంతో గమ్మెలి నీలన్న, కొర్ర చిన్నమ్మి,కొర్ర రఘునందన్ ఇల్లు పైకప్పు , గోడలకు నష్టం జరిగిందని విషయం తెలుసుకొని స్పందించిన జనసేన నాయకులు గొర్లె వీరవెంకట్ ఆధ్వర్యంలో నష్టం జరిగిన కుటుంబాలకు పరామర్శించి మనోధైర్యాన్నిచ్చారు. సమాచారం అందుకున్న అధికార యంత్రాంగం వెంటనే స్పందించి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని కచ్చితంగా ప్రభుత్వం స్పందించి మీకు న్యాయం చేస్తారని ఆయన అన్నారు. కొర్ర చిన్నమ్మి పరిస్థితిని గమనించిన వీరవెంకట్ కొంత నిత్యవసర సరుకులను ఆమెకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ వడేలు పాండురాజు, జనసేన ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అనిల్, తాడి రమేష్, పీసా ఉపాధ్యక్షులు గెమ్మెలి కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళ ఇంటి నిర్మాణానికి చైర్మన్ జమాల్ ఖాన్ నిర్మాణ సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-మోతుగూడెం : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులకు చింతూరు మండలం కొత్తపల్లి గ్రామంలో కరణం ముత్తమ్మ అనే గిరిజన మహిళ ఇల్లు కుప్ప కూలింది. ఇల్లు కోల్పోవడంతో ముత్తమ్మ అనేక ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంలో గ్రామస్తులు ఈ విషయాన్ని జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి వెళ్లడం జరిగింది. ముత్తమ్మ ఇంటి నిర్మాణానికి తాను కావలసిన రేకులు ఇనుప పైపులను అందజేస్తానని హామీ ఇవ్వడంతో గురువారం కరణం ముత్తమ్మ జమాల్ ఖాన్ ఆశ్రమానికి వచ్చి 10 సిమెంట్ రేకులు 10 ఇనుప పైపులను జెకె సిటీ ట్రస్ట్ సభ్యుల ద్వారా స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ పెద్దలు కరణం లక్ష్మయ్య, పైగా సుబ్బయ్య, పి సాల్మన్‌రాజు, ఎండి రియాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య లోపం లేకుండా చూడండి

ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి

విశాలాంధ్ర-కురుపాం : పారిశుద్ధ లోపం లేకుండా చర్యలు చేపట్టాలని జి.శివడ గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి ఆదేశించారు. గురువారం మండలంలో జి.శివడ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఎం.ధనంజయ రావు ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ పనులను పర్యవేక్షించారు. అనంతరం ముంథా తుఫాన్ నేపథ్యంలో పంచాయతీ పరిధిలోగల అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి త్రాగునీటి వాటర్ ట్యాంకులు కోరినేషన్ చేయించి ప్రజలందరికీ కూడా వేడి నీరు తాగేలా సూచించి వ్యాధులు భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ జి. రమేష్ బాబు, వీఆర్వో సుశీల,సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీపురం వాగుపై వంతెన నిర్మించండి

- తమ్మంగుల, కుడుము సారి పంచాయతీ ల ప్రజల రహదారి సమస్య పరిష్కరించండి
- తమ్మంగుల సర్పంచ్ లక్ష్మయ్య, కుడుము సారి వార్డు సభ్యుడు సింహాచలం

విశాలాంధ్ర-చింతపల్లి : లక్ష్మీపురం (గొర్రెల మెట్ట) వాగు దాటేందుకు తమ్మంగుల, కుడుము సారి పంచాయతీల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ, ఇన్ని కావని తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య, కుడుము సారి పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ రెండు పంచాయతీల లోని పలు గ్రామాలకు ఆధారమైన లక్ష్మీపురం (గొర్రెల మెట్ట) వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో వర్షాలు కురిసిన ప్రతిసారి ప్రమాద భరిత వాగు దాటేందుకు ఈ రెండు పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిత్యవసర సరుకుల కోసం వారపు సంతలకు వెళ్లాలన్నా, అత్యవసర సమయంలో ఆసుపత్రులకు వెళ్లాలన్నా ఈ వాగు పై వంతెన లేకపోవడం వలన వర్షాల సమయంలో వాగు ఉధృతి కారణంగా సాహసం చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఏ ప్రభుత్వం మారిన ఈ సమస్య పరిష్కారంలో చొరవ చూపడంలేదని వారు ఆరోపించారు. ఈ రెండు పంచాయతీల ప్రజలకు ముఖ్యమైన సమస్య ఈ వంతెన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి వంతెన నిర్మాణానికి చొరవ చూపాలని వారు కోరుతున్నారు. ఈ క్రమంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా వాగు ఉధృతి దృష్ట్యా వాగు దాటే వాహనాలకు జాగ్రత్తగా వెళ్ళమని సూచనలు చేస్తున్న తమ్మంగుల సర్పంచ్ సలిమితి లక్ష్మయ్య.

మొంథా" తుఫానుపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం

విశాలాంధ్ర-పాచిపెంట : తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలపై ఎటువంటి ప్రభావం పడకుండా చర్యలు చేపట్టాలని గిరిజన సంక్షేమ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.పాచిపెంట తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా, మండల అధికారులతో గురు వారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం పై విడివిడిగా ఒక్కొక్క అధికారులతో వివరాలడిగి వాటి పరిష్కారం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏ ఒక్కరికి నష్టం వాటిల్లకూడదని అన్నారు. గ్రామ స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసి అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు సూపర్ శానిటేషన్ సూపర్ క్లోరినేషన్ లపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు వర్షం దృశ్య నాలుగు రోజులు ఏ విధమైన సెలవులు పెట్టరాదని ఆదేశించారు రైతుల కష్టంపై ప్రభుత్వం దృష్టి సారించిందని పంట నష్టాలను అంచనా వేయాలని కోరారు. మునుపెన్నడూ లేని విధంగా మండల అధికారులకు కూటమి ప్రభుత్వం వాకి టాకీలను అందించిందని అన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సచివాలయాల సిబ్బందిని అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు.ప్రతి గంటకోసారి పరిస్థితుల నివేదిక ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ పెంచాలని అత్యవసర వనరులు, రక్షణ బృందాలు, వైద్య సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్నపెద్ద గెడ్డ జలాశయాన్ని సందర్శించి నీటి మట్టాలు, గేట్ల నియంత్రణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తుఫాను ప్రభావం నేపథ్యంలో ముందస్తు చర్యలు మరింత వేగవంతం చేయాలని అన్నారు. ఈమె వెంట ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ ,మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్, తహసిల్దార్ రవి ఎంపీడీవో బి వి జె పాత్రో స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఉమా మహేశ్వర రావు మండల తెలుగు యువత అధ్యక్షులు సిహెచ్ కనకబాబు, నీటి సంఘం అధ్యక్ష ప్రతినిధి గంగరాజు, కేశలి మోసూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.మజ్జరావు, సింహాచలం ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తుపాన్ అప్రమత్తతలో చంద్రబాబునాయుడు సేవలు భేష్ : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుపాన్ అప్రమత్తతపై తీసుకున్న చర్యలు ఎంతో అభినందనీయమని, ఆయన నాయకత్వంలో తాను పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం బలిజిపేటమండలంలోని నూకలవాడ, వంతరాం గ్రామాల వరద తాకిడి ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూకలవాడలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ శాసనసభ సబ్ కమిటీ సమావేశానికి వెళ్లడంవల్ల సకాలంలో ఇక్కడకు రాలేకపోయామని, తుపాన్ పై అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మొంథా తుఫాను సంభవించిన రోజుల్లో రాష్ట్ర ప్రజలను ప్రశాంతంగా నింద్రించేలాచేసి ఒకచోట కూర్చొని అక్కడ నుంచే రాష్ట్ర యంత్రాంగాన్ని అప్రమత్తంచేసి తుఫాను నష్టం నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడారన్నారు. నియోజవర్గంలో విద్యుత్తు సమస్యలు లేకుండా ప్రజలకు మెరుగైన విద్యుత్తును అందజేసేందుకు అజ్జాడలో ఒక విద్యుత్ సబ్ స్టేషన్, బలిజిపేట మండల హెడ్ క్వార్టర్‌లో ఒక విద్యుత్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకువచ్చామన్నారు. నియోజవర్గంలో బలిజిపేట మండల ప్రజలు తనకు ఎంతో ఆదరించి అధిక మెజారిటీ ఇచ్చినందున బలిజిపేట మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తన సూచనలు మేరకు బలిజిపేట మండల అధికారులు తుఫాను సమయంలో రాత్రింబళు కష్టించి పనిచేసి బాధితులను ఆదుకున్నారని, మండల స్థాయి అధికారులను అభినందించారు. ఈసందర్భంగా నూకలవాడ వరద బాధితులకు ఒక్కొక్కరికి రూ. 1,000/- నగదు, బియ్యం, పంచదార, ఆయిల్, నిత్యావసర సరకులను 14 కుటుంబాలకు చెందిన 17 మందికి ఎంఎల్ఏ ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం వంతరాం గ్రామంలోని లోతట్టు ప్రాంతాన్ని సందర్శించి వేగావతి నది నీరు గ్రామంలోకి రాకుండా ఉండేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసిల్దార్ బాలమురళీకృష్ణ ఎంపీడీవో వాణిశ్రీ మండల తెదేపా అధ్యక్షులు పి వేణుగోపాల్ నాయుడు, అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రామ్మోహన్ రావు, కొప్పలవెలమ రాష్ట్ర సంక్షేమ సంఘం గొట్టాపు వెంకట్ నాయుడు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఇమ్మానేయులు ను జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మండల టిడిపి నాయకులు కలిసి, మండలంలోని పలు సమస్యల గురించి చర్చించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వడ్డిగూడెం గ్రామపంచాయతీ లోని రోడ్డు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, శివాలయంలో కార్తీకమాస సందర్భంగా సతి పార్వతి రుద్ర కోటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు గోదావరి నది స్నానాలు చేసి తరలివచ్చే భక్తులకు స్నానాల రేవులో విద్యుత్ దీపాలు లేవని , పారిశుద్ధ్యం లోపించిందని,

మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సమస్యలను మండల అభివృద్ధి అధికారితో చర్చించటం జరిగిందని వారన్నారు. అన్నవరం వంతెన కూలిపోవడంతో మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, తాత్కాలిక రహదారికి మార్గముక్తై, గుణం కొండ వాగుపై సిమ్మెంటు తూ రల సహాయంతో రహదారి నిర్మించాలని, దీనికి స్థానిక గ్రామస్తులు సహకారం అందిస్తామన్నారని ఎంపీడీవో ని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి అట్టి సమాచారాన్ని చింతూరు ఐటీడీఏ పీవోకి తెలియపరచగా ఆయన గుణంకొండ వాగు స్థితిగతులను స్థానిక ఎంపీడీవోను పరిశీలించవలసిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శివాలయ దేవస్థాన కమిటీ చైర్మన్ బొర్రా ఆదినారాయణ, కోట్ల అప్పాజీ, ముత్యాల శేఖర్, మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆ గ్రామాల పరిస్థితి అగమ్యగోచరం..?

విశాలాంధ్ర-దేవీపట్నం : చుట్టూ దట్టమైన అడవులు ఆ గ్రామాలకు చేరాలంటే సీతపల్లి వాగు దాటాల్సిందే. యువకులు ధైర్య వంతులు సంగతి పరవా లేదు. ఏదో సాహసం చేశామని ఒక అడుగు ముందుకేస్తారు. వృద్ధులు చంటి పిల్లల సంగతేంటి ఎన్నాళ్ళు ఈ పరిస్థితి. ముంధా తుఫాన్ ఆ రెండు గ్రామాల ప్రజల గుండెల్లో తీవ్ర అలజడిని రేపాయి. ఒక పక్క కరెంట్ లేదు. తీవ్రమైన గాలులు ఎటు నుంచి ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. సంవత్సరాలు మారుతున్నాయి. పాలకులు వస్తున్నారు ఒక్కో పునాది రాయి వేస్తున్నారు ఆ తర్వాత ఐదేళ్లు ఇక పట్టించుకోరు మళ్ళా మామూలే యదా రాజా తదా ప్రజా అన్న చందంగా మారాయి. అక్కడ ప్రజలు పరిస్థితి. ఏ మహాను బావుడైన రాకపోతాడా బ్రతుకులు మారక పోతాయా అని ఎదురు చూడటం వారి నిత్య కృత్యమైపోతుంది. ఒక వైద్యాధికారికి గాని ప్రభుత్వ అధికారి గానీ ఆ గ్రామాలను కన్నెత్తి చూడరు. వివరాలలోకి వెళితే మండలానికి మధ్యనవి. రామన్నపాలెం పంచాయతీ గుంపెనపల్లి, లక్ష్మీ పురం గ్రామాలు ఉన్నాయి. పూర్తిగా గిరిజన గ్రామాలు పట్టుమని ఒక్కో గ్రామంలో 100కుటుంబాలు కూడా ఉండవు. కోయదొర సామాజిక వర్గానికి చెందిన వారు ఆనాధిగా ఇక్కడ జీవిస్తున్నారు. గోదావరిలో కలిసే సీతపల్లి వాగు వీరిని మిగిలిని గ్రామాలతో పూర్తిగా విడతీస్తోంది. ఆ వాగుతో వీళ్ళ కష్టాలు అన్నీ ఇన్నీ కాదు. వర్షం వస్తుందంటే ఎక్కడ వాగు పొంగుతుందోనని బేంబేలెత్తిపోతారు. ఆలా అని వంతెన నిర్మించరు. సంవత్సరం పొడవునా వారిని కన్నెత్తి పలకరించే వారే ఉండరు. వారి కష్టాలు ఎవ్వరికి పట్టవు. ముంధా తుఫాన్‌తో కాలవ దాటలేని పరిస్థితిలో వారి కష్టాలు వర్ణాతీతం. కష్టాలు తీరేదెప్పుడు అని వాళ్ళో వారే గుసగుసలాడుకొనే పరిస్థితి.

కల్వర్ట్ కుంగుతుంది... ప్రమాదం పొంచి ఉంది... తస్మాత్ జాగ్రత్త

- కల్వర్టు పునర్నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి
- తెదేపా నాయకుడు, ఏఎంసి డైరెక్టర్ బేతాళుడు

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి చౌడుపల్లి ప్రధాన రహదారి మార్గంలో ప్రమాద భరితంగా ఉన్న కల్వర్టును పునర్నిర్మించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు అన్నారు. స్థానిక మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ తో కలిసి గురువారం ప్రమాద భరిత కల్వర్టును ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి, చౌడుపల్లి ప్రధాన రహదారి మార్గంలో హిందూ స్మశాన వాటిక చెంత కల్వర్టు కోతకు గురవుతూ కుంగుతుందని, భారీ వాహనాలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తే ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నందున అధికారులు అప్రమత్తమై భారీ వాహనాల రాకపోకలను ఈ మార్గం గుండా నిషేధించాలని, అదే క్రమంలో కల్వర్టు పునర్నిర్మాణానికి సంబంధిత శాఖ ఉన్నతాధికారులు నిధులు మంజూరు చేసి, త్వరితగతిన కల్వర్టును పునర్నిర్మించాలని ఆయన కోరారు.

తుఫాన్ నష్టంపై నివేదిక సిద్ధం చేయాలి : మండల ప్రత్యేక అధికారిణి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలని మండల ప్రత్యేక అధికారిని సుధారాణి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆమె ఎంపీడీవో సత్యం అధ్యక్షతన మండల పరిధిలో గల వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో వరి పంట తీవ్రంగా నష్టం వాటిల్లిందని నష్టపోయిన రైతుల యొక్క వివరాలను సేకరించి జరిగిన పంట నష్టాన్ని గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు అలాగే ఎక్కడైనా ఇల్లు పాక్షికంగా పూర్తిగా దెబ్బతింటే వాటిని గుర్తించి ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. దీంతోపాటు ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా కూడా అంటురోగాలు ప్రబలకుండా ముందస్తు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, కాలువల్లో పూడికలు తొలగించి, రక్షిత మంచినీటి పథకాలకు క్లోరినేషన్ నిర్వహించాలన్నారు. జిల్లా అధికారుల సూచన మేరకు ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించాలని అలాగే వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశానికి తహసిల్దార్ సురేష్‌తోపాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న కూటమి ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు

గొర్లె వీర వెంకట్, చిక్కుడు అశోక్

విశాలాంధ్ర-జికే వీధి : రాష్ట్రాన్ని వణికించిన ముంథా తుఫాను కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముంథా తుఫానుకు సంబంధించి ముందస్తుగా కట్టుదిట్టమైన సహాయక చర్యలు అమలు చేయడంలో సఫలీకృతం అయిందిని అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లె వీర వెంకట్ అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికార యంత్రంగా ప్రజా సేవకులుగా మోహరించి ప్రజలు సంతృప్తి చెందే విధంగా అధికార యంత్రాంగం పని చేసిందన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రభుత్వ ఆదేశాలనుసారంగా ప్రజలను అవగాహన పరుస్తూ ముందస్తుగా చర్యలు చేపట్టిందన్నారు. అక్కడక్కడ కొంత మేరకు ఆస్తి నష్టం జరిగినప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా ఆలోచనతో ముందుకు వెళ్లినటువంటి కూటమి ప్రభుత్వానికి అలాగే అధికార యంత్రంగానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామునీ వారన్నారు. వ్యవసాయపరంగా జరిగిన నష్టానికి ప్రభుత్వం అంచనా వేసి నష్టపరిహారం చెలించేవిదంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

పొలాలను వ్యవసాయధికారి,శాస్త్రవేత్తలు పరిశీలన

మండల వ్యవసాయ అధికారి కె.విశ్వనాథ్

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం మండలంలో సూరంపాలెం, గార్లపాడు,కొత్తడాలలో పొలాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సైంటిస్ట్.డా.ప్రవీణ్ బాబు మాట్లాడుతూ- గడచిన రెండు రోజులుగా జిల్లాలో మోంద తుఫాన్‌కు వరి, మిరప, పత్తి మరియు ఇతర ఉద్యాన పంటల్లో నష్టపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. వరిలో నీరు తగ్గిన తరువాత హెక్సాకొనజోల్ 400మి.లీ/ ఎకరాకు పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగులు వ్యాప్తి తగ్గుతుందని సూచించారు. దుంపలో కాండం కుళ్ళు తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మందు ద్రావణం మొక్క మొదలు తడిచేలా నేలలో పోయాలి. మొక్కపై కూడా పూర్తిగా తడిచే విధంగా పిచికారీ చేయాలి.ప్రత్తిలో కాయకుళ్ళు తెగులు రాకుండా హెక్సాకొనజోల్ లీటర్ నీటికి 2 మిల్లీ లీటర్ల చొప్పున, పిచికారీ చేయాలని సూచించారు.నీరు నిలబడ్డ చోట మురుగు నీరు పోయే సౌకర్యం కల్పించి, నేల ఆరిన వెంటనే తగు మోతాదులో ఎరువులను పంటలకు అందించాలని సూచించారు.క్షేత్ర పరిశీలనలో సైంటిస్ట్ డా.కె.వీరాంజనేయులు, మండల వ్యవసాయ అధికారి-విశ్వనాథ్ వివిఎ-భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

తుపాన్ వలన పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య డిమాండ్

విశాలాంధ్ర-అనంతగిరి : సర్పంచ్ కిల్లో మోస్య ఉప సర్పంచ్ గెమ్మెల నర్సన్న మాజీ సర్పంచ్ సారా దొన్ను మాజీ వార్డు సభ్యులు కొర్రా సోమన్న కలిసి చిట్టంపాడు పూలుగుడ బోడగుడ బలియగుడ గ్రామంలో పర్యటించారు మొంథా తుపాన్ వలన పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ఎగ్రికల్చర్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టం పై అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు ఈకార్యక్రమంలో విఆర్ఓ రాంబాబు సర్వేయర్ శివకుమార్ విఆర్ఎలు రాజు అమ్మలు తదితరులు పాల్గొన్నారు.

ఆనకట్టను చైర్మన్, అధికారులు, సభ్యులు, రైతులు పరిశీలన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సీతానగరం ఆనకట్టను సీతానగరం ఆనకట్ట సంఘం చైర్మన్ తెంటు వెంకటఅప్పలనాయుడు, డిఈ సి.నారాయణ, ఏఈ ఎస్.సుధీర్‌లు గురువారంనాడు సందర్శించారు. ఇటీవల తుపాన్ వలన నీటిప్రవాహంతో ఆనకట్ట దెబ్బతిన్న తీరును, కాలువల పరిస్థితిని వారు పరిశీలించారు. ఆనకట్ట పరిధిలోని గ్రామాల రైతులతో,నాయకులతో సమావేశాన్ని కూడా నిర్వహించారు. రైతులు పలు అంశాలనువారి దృష్టికి తీసుకుని వచ్చారు.ఆనకట్టకు,కాలువలకు మరమ్మతులు చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రమేష్, సభ్యులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-సీతంపేట : మండలం కోతుల వీరఘట్టం గిరిజన గ్రామంలో మెంత తుఫాన్ కారణంగా గిరిజనులకు చెందిన పంట పొలాలు, గృహాలు దెబ్బతిన్న వారికి, సీతంపేట రెవెన్యూ అధికారులు, జనసేన నాయకులు నిత్యావసర సరుకులను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీవిద్య, టిడిపి కోఆర్డినేటర్, ఇ మరక పవన్, తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలం వాకపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి కె .వరప్రసాద్ మాట్లాడుతూ రాజ్మా పంటలో మెలుకువలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు నీమాయిల్ మరియు పొటాషియం సంబంధించిన బాటిల్స్ రైతులకు ఇవ్వడం జరిగింది అలాగే జాతీయ ఆహార భద్రతా పథకం క్రింద రైతులకు చిరుధాన్యాల పంటల అంతరించిపోతున్నాయి కావున ఇప్పటినుంచి ప్రతి రైతు చిరుధాన్యాల పంటల మీద అవగాహన తెచ్చుకుని అందరూ చిరుధాన్యాలు పంటలు పండించాలని ఏవో వరప్రసాద్ రైతులకు క్లుప్తంగా చెప్పటం జరిగింది. అలాగే నవధాన్యాల సాగు - నేలతల్లికి బాగు అనే కార్యక్రమం నుర్మతి రైతు సేవ కేంద్రం వద్ద నుర్మతి సర్పంచ్ (తల్లే సూరిబాబు) గారు చేతుల మీదుగా 18 రకాల చిరుధాన్యాల విత్తనలు (మినీ కిట్స్ రూపంలో) రైతులకు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ ప్రకృతి వ్యవసాయం స్టాఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ముందస్తుగా రభీ సీజన్ ప్రణాళిక 2025-26 పంటలు ఎలా సాగు చేయాలి ఏ విధంగా దిగుబడులు సాధించాలి అలాగే ఏ ఏ పంటలు ఎలా పండించాలి అని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రణాళిక తయారు చేయడం జరిగింది. 1. నవదాన్యాల సాగు, 2. చిరుదాన్యాల సాగు, 3. వరుసలో వరి సాగు, 4. సామూహిక కషాయాల తయారీ, 5. ప్రకృతి సాగులో ఉద్యాన పంటలు, 6. పెరటి తోటలు పెంచే విధానం గురించి క్లుప్తంగా ఏవో చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు సేవ కేంద్ర సిబ్బంది, ప్రశాంత్, ఉదయ్ మరియు స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముడుపుల పూజలకు అనూహ్య స్పందన



విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారంనాడు జరిగిన ముడుపుల పూజలకు వివిధ ప్రాంతాలనుండి వేకువజామునుండే తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడినది. వర్షం పడుతున్న భక్తులు లెక్కచేయక తడుస్తూ ముడుపుల పూజలో పాల్గొన్నారు. పాత భక్తులతోపాటు కొత్తగా450మందిభక్తులు ముడుపులను కట్టినట్లు అర్చకులు తెలిపారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతిగురువారం నిర్వహిస్తున్న ముడుపులపూజలకు అనూహ్యస్పందన లభిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ పారాయణకర్త కె.శ్రీనివాసరావులు తెలిపారు. గురువారం పాతభక్తులతో పాటు కొత్తగా భక్తులు ఎక్కువమంది ముడుపులు కట్టినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ముడుపులు పూజలకు దూర ప్రాంతాల నుండి ఎక్కువ మంది వస్తున్నట్లు ఆలయఅర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు.ఉదయం నుండి రాత్రి భక్తులు ముడుపుల పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు, పూలు స్వామివారికి పెద్దఎత్తున అలంకరించినతీరు అందరిని ఆకట్టుకోవడంతో భక్తులు స్వామి వారి చిత్రాలను సెల్ ఫోన్లులో తీసుకోవడానికి పోటీ పడడం గమనార్హం. ముడుపులు పూజలకు వస్తున్న భక్తులు నిర్మలమైన మనస్సుతో పూజలు చేస్తూ, 27సార్లు ఆలయంచుట్టూ మంత్రాలను ఉచ్చరిస్తూ ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్తున్నారు. ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతిలతోపాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రధానఅర్చకులతో పాటు కె.మురారి, పవన్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి, ప్రసాద్,మనోజ్, శ్రీకర్ ఆచార్యులు తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక మాసం కావడంతో ఆలయానికి ప్రక్కన ఉన్న స్థానిక సువర్ణముఖినదికి వెళ్ళి నదీ స్నానాలు చేస్తూ నదిలో అరటిడొప్పలలో దీపాలు విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ కార్తీక మాసంలో నదీ స్నానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందని పేరుఉండడంతో ఆలయానికి వచ్చిన భక్తులు నదికి వెళ్ళి పూజలు చేస్తున్నారు.

ఆదివాసులకు మనుగడ ఉండేలా వెసులుబాటు కల్పించాలి

ఆదివాసీ నాయకులు జి.బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : ఆంధ్రప్రదేశ్‌లో 26 జిల్లాలకు గాను 32 జిల్లాలు ఏర్పాటు చేయడం ఆనందకరమె గాని ఆదివాసీలను ఒకే జిల్లాలో ఉండే విధంగా వెసులుబాటు కూటమి ప్రభుత్వం ఆలోచన చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆరోజు అరచేతిలో తేనె పోసి మోచేతి వరకు నాకించె విధంగా మాటలు చెప్పి నిన్న మొన్నటి వరకు కూడా రంపచోడవరం జిల్లా అని ఆకులో అన్నం పెట్టినట్టు ప్రకటనలు చేసి ఇప్పుడు లాగేసు కున్నట్టు ప్రకటిస్తున్న జిల్లాల్లో రంపచోడవరం పేరులేకపోవడం చిత్రంగా ఉందని ఆదివాసీల జీవితాలతో చెలగాటం ఆడటం సమంజసం కాదని ఇస్తే రంపచోడవరం జిల్లా చేయండి లేదంటే అల్లూరి సీతారామరాజు జిల్లా గానే ఉంచండి తప్పా,రాజమండ్రి గోదావరిలో ముంచకండి అని కూటమి ప్రభుత్వానికి కోరుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఏ ప్రయోజనం కోసం అల్లూరి జిల్లా ప్రకటించిందో కాని ఆదివాసీ లందరిని ఒకే జిల్లాలోకి చేర్చి రాకపోకలకు దూరా బారాలు ఉన్న ఆదివాసీలందరం ఒకే గూటిలో ఉన్నామనే ధైర్యం ఉండేదని ఆ ధైర్యం కాస్తా ఆదివాసీలకు దిగులుగా మారిందని ప్రజాభిప్రాయ సేకరణ కోసం మంత్రులు వస్తారని తెలిపిన ప్రభుత్వం ఎవర్ని పంపించకుండా నే రాజమండ్రిలో కలిపే ప్రయత్నం ఎందుకు చేస్తుందని ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు కి కొంతమంది ఉపసంఘం వారు తప్పుడు ప్రణాళికలు ఇచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారని దయచేసి ఆదివాసిలందర్ని ఒకే జిల్లాలో ఉండేలా చర్యలు చేపట్టాలని అది రంపచోడవరం అయినా అల్లూరి అయిన ఆదివాసీలకు సమ్మతమే అని ఖచ్చితంగా ప్రతి ఐటిడిఎ పరిదిలో ప్రజా భీప్రాయసేకరన సమావేశాలు ఏర్పాటు చేయాలని పత్రిక ప్రకటన ద్వారా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వారికి తెలియ జేస్తున్నామని ఆదివాసీ నాయకులు గరిడే బాబురావు పేర్కొన్నారు.

మంచినీటిని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పరిశీలన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం దామనపల్లి పంచాయతీ కట్టుపల్లి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కళ్యాణ్ రామ్ వాటర్ ట్యాంకులను వాటర్‌ను టెస్టింగ్ చేయించారు. క్లోరినేషన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆర్.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు రానున్న మరో 1,641 దోమ తెరలు

విశాలాంధ్ర-పార్వతీపురం : రెడ్ క్రాస్ సంస్థ ద్వారా జిల్లాకు మరో 1,641 దోమతెరలు రానున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఏ.విజయశాంతి తెలిపారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లోని వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలకు వీటిని పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇదివరకు 1700 దోమతెరలను రెడ్ క్రాస్ సంస్థ వితరణ చేయగా, వీటిని అత్యవసరమైన ఆశ్రమ పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాకు మరిన్ని అవసరం ఉన్నందున అదనంగా 1641 దోమతెరలు రెడ్ క్రాస్ సంస్థ అందజేయనుందని తెలిపారు. వీటిలో సాలూరు, కురుపాం, జి ఎల్ పురం ఆశ్రమ పాఠశాలలకు 1,400 దోమ తెరలు, సీతంపేటలో 241 దోమతెరలను ప్రాజెక్ట్ అధికారి వారి ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

విద్యార్థులకు వాటర్ బాటిల్ పంపిణీ

విశాలాంధ్ర-వీరఘట్టం : చినగోరా మోడల్ ప్రైమరీ పాఠశాల గిరిజన విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేడి నీరు తాగాలని ఉద్దేశంతో వీరఘట్టం చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భోగి సంపత్ కుమార్ విద్యార్థులకు 52 వాటర్ బాటిల్ పంపిణీ చేశారు, తుఫాను ప్రభావం వల్ల ప్రజలందరూ మరియు విద్యార్థులు వేడినీరు త్రాగవలెను అని వేడి నీళ్ల తాగడం వల్ల సేజనల్ వ్యాధులు రాకుండా ఉంటుందని తెలిపారు. గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

భారీ వర్షాల కారణంగా పాడేరు-విశాఖపట్నం ఘాట్ రోడ్డు మూసివేత

కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-పాడేరు : మొంత తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, పాడేరు-విశాఖపట్నం ఘాట్ రోడ్డుపై గురువారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి. కొండపై నుంచి పెద్ద పెద్ద రాళ్లు రోడ్డుపై పడటంతో ఈ మార్గంలో ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు, ప్రయాణీకుల భద్రత దృష్ట్యా ఘాట్ రోడ్డుపై ట్రాఫిక్‌ను పూర్తిగా నిలిపివేశారు. ఈ పరిస్థితిపై పాడేరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్ లోకేశ్వర రావు మీడియాకు వివరాలు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు, పోలీసు, రెవెన్యూ, మరియు ఆర్ అండ్ బి శాఖల సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. రోడ్డుపై పడిన రాళ్లు, మట్టిని తొలగించి, ట్రాఫిక్ అంతరాయం లేకుండా తొలగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్లియరెన్స్ పనులను పూర్తి చేసి, ముందుగా రోడ్డు క్లియరెన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొండచరియలు విరిగిపడటం వల్ల రోడ్డు కొంతమేర దెబ్బతింది. దీనిని కూడా వెంటనే పునరుద్ధరించాలని అధికారులు నిర్ణయించారు. ఆర్‌అండ్‌బి డిపార్ట్‌మెంట్ రోడ్డును పూర్తిగా పునరుద్ధరించిన తర్వాతే బస్సుల ప్రవేశానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాళ్లు మళ్లీ పడే ప్రమాదం ఉన్నందున, ప్రయాణీకులు సహకరించాలని, అధికా రులు మార్గాన్ని సురక్షితంగా పునరుద్ధరించే వరకు ఈ ఘాట్ రోడ్డుపై ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని ఆర్.డి.ఓ కోరారు.

తుఫాన్ ప్రభావం-నూతన గృహంపై కూలిన భారీ వృక్షం

స్పందించిన సర్పంచ్ కొండా జాకబ్

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మొంథా తుఫాన్ ప్రభావంతో మారేడుమిల్లి పంచాయతీ పరిధిలోని మూసురు గ్రామంలో వర్షాల కారణంగా బలమైన గాలికి ఒక భారీ వృక్షం గిరిజన కుటుంబం నివాస గృహంపై పడటంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. అదృష్టవశాత్తూ ప్రాణ నష్టం సంభవించలేదు. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న సర్పంచ్ కొండ జాకబ్, ఉపసర్పంచ్ బొడ్డేటి వీరబాబు వెంటనే అక్కడకు చేరుకుని నష్టాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పంచాయతీ తరఫున అన్ని విధాలా సహాయం అందిస్తామని, అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాలు కూడా త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, ఏఈ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

నేడు సోషల్ ఆడిట్ సామాజిక సభ నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : 2024బి 25 ఆర్థిక సంవత్సరంలో మండలములో, మండలంలోని 35గ్రామపంచాయతీలలో జరిగిన ఉపాధిహామీపథకం పనులపై శు క్రవారంనాడు సోషల్ ఆడిట్ సామాజిక బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ సుగుణాకర రావు, ఏపిఓ బాలకృష్ణలు తెలిపారు.

తుపాన్ ధాటికి పాఠశాలకు నష్టం

విశాలాంధ్ర-సీలేరు : మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు జీకేవీధి మండలం గుమ్మిరేవుల పంచాయతీ నేలజర్త ఎంపిపి పాఠశాల అధ్వాన్నంగా మారింది. ఇక్కడ ఉన్న రెండు మరుగుదొడ్లు, పాఠశాల భవనంలో శ్లాబ్ పెచ్చులు, గోడలు పగిలిపోయాయి. తర్వాత వర్షం కారణంగా పాఠశాలలో ఉన్న వరండాలో, మెట్లలో వేసిన టైల్స్ కూడా కదిలిపోయి ఉండిపోయాయి. స్కూల్ లోపల పిల్లలు కూర్చునే గ్రానైట్ కూడా దిగిపోయాయి. భారీ వర్షం కారణంగా స్కూల్ స్లాప్ కూడా చమ్మ దిగి కింద నీళు కారి పిల్లలు కూర్చోవడానికి చాలా ఇబ్బందిగా మారింది. అదే విధంగ పాఠశాలలో ఉన్న బాత్ రూమ్‌లోకి నీరు దిగిపోయి అధ్వాన్నంగా మారాయి. ఈ పాఠశాలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలం గుండాల, పురుషోత్తమ పట్నం గోదావరి నది ఒడ్డు సమీపములో గురువారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండంతో రెవెన్యూ అధికారుల కు సమాచారం అందడంతో ట్రాక్టర్ నీ పట్టుకొని సీజ్ చేశారు. ఎవరైన అక్రమంగా ఇసుక, మట్టి రవాణా తెలిస్తే చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు.

వర్షాలకు కూలిన పెంకుటిల్లు గోడ

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న చెదురు ముదురు వర్షాలు మూలంగా పెంకుటిల్లు గోడ ఒకసారిగా కూలింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం సంభవించలేదు. మండలంలోని నర్సిపురం గ్రామంలో పెద్ద వీధిలో నివసిస్తున్న వైకుంఠపు త్రినాధ కు చెందిన పెంకుటింటి గోడ గురువారం ఒకసారిగా కూలిపోయింది .విషయం తెలుసుకున్న గ్రామ తెదేపా నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టాపు గౌరీ ,రమణలు బాధితుని పరామర్శించి తక్షణమే తాసిల్దార్ కు సమాచారం ఇచ్చారు. ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని, ఇంటి యొక్క స్థితిగతులను గోడ కూలిపోయిన సంఘటనను తాసిల్దార్ సురేష్ పరిశీలించారు. పరిస్థితిని సమీక్షించే పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని వీఆర్వోకు ఆదేశించారు. ప్రభుత్వపరంగా సహాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వర్షాలు కు రుస్తున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,పూర్వం ఇంట్లో నివసించేవారు కాస్త జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కోతకు గురైన ఆగంగూడ బి.టి రహదారి

విశాలాంధ్ర-కురుపాం : మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండలంలో వలసబల్లేరు పంచాయతీలో గల ఆగంగూడ బీటీ రోడ్డు కోతకు గురై ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత సంవత్సరం తీత్తిరి రోడ్డు నుండి ఆగంగూడ గ్రామానికి 400మీటర్లు బీటీ రోడ్డు వేసారని అది కూడా గ్రామం వరకు సక్రమంగా పూర్తి చేయకపోగా వేసిన రోడ్డుకు ఇరువైపులా నీరు వెళ్లడానికి కావాలు లేక వర్షం వచ్చేసరికి వరద రోడ్డు నుంచి వెళ్లడంతో కొట్టుకుపోతుందని రోడ్డు మధ్యలో గుంతలా ఏర్పడడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తక్షణమే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నామన్నారు.

గంజాయి రవాణా చేస్తే సమాచారం ఇవ్వండి

విశాలాంధ్ర-పాలకొండ : ఆర్టీసీ బస్సుల్లో గంజాయి ఇతర నిషేధిత పదార్థాలు ఎవరైనా రవాణా చేస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సిఐ కే సూర్య కుమారి ఎస్సై ప్రయోగమూర్తులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికులతో ఆర్టీసీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రధానంగా ఆర్టీసీ బస్సుల్లో డ్రైవరు కండక్టరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అనుమానంగా ఉన్నటువంటి వస్తువులను తనిఖీలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎల్ రాము ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బికే మూర్తి ఆర్టిసి ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

గంజాయి, నాటు సారా అక్రమ రవాణాపై సమీక్ష

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గురువారం గంజాయి అక్రమ రవాణా, నాటు సారాను అరికట్టు నిమిత్తం కురుపాం పోలీస్ స్టేషన్లో పోలీస్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది అందరూ కలిసి కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్‌లో భాగంగా ఈ మూడు డిపార్ట్మెంట్ అధికారులు వారి వద్ద ఉన్న సమాచారాన్ని మిగతా డిపార్ట్మెంట్ వారితో పంచుకోవడం జరిగింది. అదేవిధంగా ఇటువంటి నేరాలను అరికట్టుటకు ఏయే చర్యలు తీసుకోవాలని ప్లాన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐ ఎల్విన్ పేట మరియు ఎల్విన్ పేట సర్కిల్ ఎస్సైలు, సీఐ చినమేరంగి, చిన్న మ్యారంగి సర్కిల్ ఎస్సైలు, ఫారెస్ట్ రేంజర్ గంగరాజు మరియు సిబ్బంది, ఎక్సైజ్ ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

శిథిలావస్థకు చేరిన మండల పరిషత్ పాఠశాల... రచ్చబండే తరగతి గది

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని గుమ్మడి గూడ పంచాయతీ గోల్లవలస గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థ కు చేరుకోవడంతో తుఫాను వర్షాలు పడిన సమయంలో భవనం పూర్తిగా కారిపోతుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామంలో ఉన్న రచ్చబండ దగ్గర విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధనా తరగతులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శెట్టి సురేష్, గ్రామస్తులు మాట్లాడుతూ 1వ తరగతుల నుండి 5వ తరగతి వరకు తరగతులు ఉన్నాయని ఇద్దరు ఉపాధ్యాయులు 13 మంది విద్యార్థులు ఉన్నారని ఆ పాఠశాల భవనం వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ ఉండవలసి వస్తుందని తప్పనిసరి పరిస్థితుల్లో రచ్చబండ దగ్గర విద్యను అందించాలని ఉపాధ్యాయుల కోరామని భవన నిర్మాణం చేపట్టి సుమారు 50 సంవత్సరాల అయిందని కావున శిథిలా వ్యవస్థకు చేరుకొందని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని మంజూరు చేయాలని కోరుతున్నమన్నారు.

సాలూరు మండలంలో జేసీ విస్తృత పర్యటన

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు మండలంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. మొంథా తుఫాన్‌లో దెబ్బతిన్న పంటలను, పునరావాస కేంద్రాల్లో అందుతున్న సహాయక చర్యలని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ముందుగా సాలూరులో జరిగిన మొంథా తుఫాను బాధిత 79 కుటుంబాలకు ఆర్థిక సహాయం మరియు ఆరు నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి జేసీ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి పాల్గొని కిట్లను పంపిణీ చేశారు. అనంతరం సాలూరు మండలం పెద్దపాధం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులకు సకాలంలో పరిహారం అందేలా గ్రామ వ్యవసాయ సహాయకుని ద్వారా దెబ్బతిన్న పంట వివరాలను ఈ-క్రాప్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియను ప్రారంభించి,పలు సూచనలు చేశారు. అక్కడ నుంచి సాలూరు మండలం పాకమామిడివలస గ్రామాన్ని సందర్శించి బహుళ ప్రయోజన కేంద్ర నిర్మాణ పనులను పరిశీలించి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. అనంతరం సాలూరు మండలం పెదపాడు, బాగువలసలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సీజనులో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రోగులకు మంచి వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ పర్యటనలో వ్యవసాయ అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జి మాడుగుల సర్పంచ్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-జిమాడుగుల : గత మూడు రోజులుగా ఆంధ్రా రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన మోంతా తుపాన్ నేపధ్యంలో జీ మాడుగుల పంచాయతీ పరిధిలోగా పలు గ్రామాల్లో సర్పంచ్ కిముడు రాంబాబు కార్యదర్శి వార్డు సభ్యులు పర్యటించరు. అందులో బాగంగా పంచాయతీ పరిధిలో గల రోలంగిపుట్టు గ్రామంలో సీదారి మత్యలింగం, జి ఎం కొత్తూరు గ్రామంలో సీదారి అప్పలమ్మ, కే జీ మాడుగులలో ఏం రత్నాలమ్మ ఇల్లు కూలిపోవడంతో సర్పంచ్ కిముడు రాంబాబు, పంచాయతీ కార్యదర్శి, స్వయంగా పాల్గొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు.సర్పంచ్ కె.రాంబాబు మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే పంట నష్టపోయిన వారి సమాచారం సేకరించి పై అధికారులకు తెలియజేసి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఅర్వో,వార్డు సభ్యులు, కూడా వరప్రసాద్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ అమరవీరులకు నివాళులు

విశాలాంధ్ర-కొమరాడ : అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరవీరులు సందర్భంగా ప్రతి ఏడాది పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషకరమని పోలీస్ వీధుల్లో అమరులైన వాళ్ళకి కుటుంబాలకి నివాళులర్పించడం చాలా సంతోషకరమైన మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం గురువారం సాయంత్రం కొమరాడ గ్రామంలో అమరులైన జవాన్లకు కొవ్వొత్తులు నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఎస్సై కే నీలకంఠం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం అమరవీణ జవాన్లకు నివాళులర్పించడం చాలా సంతోషకరమని అలాగే దేశ రక్షణ కోసం పోలీసులు ఎప్పుడూ కూడా పోలీసులు నియంత్రం పోలీసులతో ప్రాణాల కోల్పోవడం దేశానికే గర్వకారణం అని నేటి పౌరులు దేశం కోసం చదువుతున్న యువకులు దేశం కోసం ముందుకు రావాలని ఎస్సై కే నీలకంఠం యువతకి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అరుదైన గౌరవం

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ విలేకరులకు గురువారం శ్రీ కోట దుర్గమ్మ తల్లి ప్రాంగణం లో అరుదైన గౌరవం లభించింది ఇటీవల శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందించి విజయవంతంగా అయ్యేలా కృషిచేసి ఎన్నో వార్తలను ప్రింట్ మీడియాలో ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేసి శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి వైభవాన్ని దశ దిశల వ్యాప్తి చేసే విధంగా కృషి చేసినటువంటి జర్నలిస్టుల అంకితభావాన్ని కొనియాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ప్రధాన అర్చకులు ధార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ ఘనంగా సత్కరించారు. మంచికి మారుపేరైనటువంటి పాలకొండ జర్నలిస్టుల సేవా దృక్పథాన్ని,వారి సమయస్ఫూర్తిని కొనియడారు ఈ కార్యక్రమంలో సహఅర్చకులు వేమకోటి శర్మ బాబు వేమకోటి శ్రీనుబాబు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధన కోసం పాలకొండలో రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ పాత రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి మండలాలను కలిపి పాలకొండ జిల్లా చేయాలని లేని పక్షంలో పాత శ్రీకాకుళం జిల్లాలో పాలకొండ నియోజకవర్గాన్ని కలపాలని కోరుతూ శు క్రవారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు పాలకొండ జిల్లా సాధన సమితి అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు పేర్కొన్నారు,గురువారం పాలకొండ పట్టణంలోని ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో అత్యవసర సమావేశాన్ని గౌరవ అధ్యక్షులు కె చౌదరి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొండకు న్యాయం చేయాలని ముక్తకంఠంతో ఈ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ ప్రక్రియలో పార్టీలకు అతీతంగా పట్టణ ప్రజలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రజా సంఘాలు కార్మిక కర్షకులు విశ్రాంతి ఉద్యోగులు అలాగే ఉద్యోగ సంఘాల నాయకులు ప్రశాంతమైనటువంటి వాతావరణంలో పోరాటం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కలిసికట్టుగా పోరాటం చేద్దామని అన్నారు పాలకొండ పట్టణ ప్రజలంతా ఒకే తాటిపై నడవాలని మన న్యాయమైనటువంటి హక్కును సాధించుకునేందుకు సమాయుత్తం అవ్వాలని సాధన సమితి పిలుపునిచ్చింది. ఈ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు ప్రజలంతా తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంటా సంతోష్ కుమార్ కర్నేన అప్పలనాయుడు తుమ్మగుంట శంకర్రావు దుప్పాడ పాపినాయుడు నందాన సుధాకర్ రావు వెన్నపు వెంకటరమణ సంపత్ కుమార్ డివి రమణ సాసపు సుదేవరావు బోరోతు శంకర్రావు కెవి రమణమూర్తి ఉపేంద్ర కుమార్ బత్తిన మోహన్‌రావు నెల్లి సత్యం నాయుడు వావిలిపల్లి గోవిందరావు కిల్లారి విజయకుమార్ నాయుడు అనేకమంది ఉపాధ్యాయులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ మండలం భాసూరు గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన పునరావశ కేంద్రంలో ఉన్నటువంటి ఆరుగురు కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను స్వప్నిల్ పవర్ జగన్నాథ్ గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యము కిరాణా సామాన్లు నూనె కూరగాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాలి భానుసుధాకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముంజేటి త్రినాధరావు తహసిల్దార్ రాధాకృష్ణ సిఎస్డిటి సన్యాసిరావు సర్పంచ్ మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి కౌన్సిలర్లను చిన్న చూపు చూస్తారా..?

- కౌన్సిల్ సమావేశం అంటే నవ్వులాటగా ఉందా...
- ఈ నగర పంచాయతీలో ఏమి జరుగుతోంది
- మండిపడిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర-పాలకొండ : ప్రజలతో ఎన్నుకోబడి వారి బాగోగులు నిరంతరము చూస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ జవాబుదారీతనంగా ఉంటున్నటువంటి కౌన్సిలర్స్ పట్ల నగర పంచాయతీ అధికారులు చిన్నచూపు చూస్తుండడం సరికాదని సభ్యులు వెలమల మన్మధరావు కిల్లారి మోహన్రావు దుప్పాడ పాపినాయుడు కడగల వెంకటరమణ తుమ్మగుంట శంకర్రావు కోడెం బాబి గంటా సంతోష్ కుమార్ తూముల లక్ష్మణ్ నీలాపు శ్రీనివాసరావు మిగతా కౌన్సిలర్స్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు గురువారం పాలకొండ నగర పంచాయతీ పాలకవర్గ సమావేశం చైర్పర్సన్ ఆకుల మల్లీశ్వరి అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా కౌన్సిలర్లకు అందజేసిన అజెండా కాపీలను చూసి సభ్యులు విస్తు పోయారు,తమకు తెలియకుండా ఎజెండాలో ఇష్టానుసారంగా నిధులు కేటాయించడం సమంజసం కాదని మండిపడ్డారు ఇవన్నీ పక్కదారి పట్టించడానికి తమకు తెలియకుండా కేటాయింపులు చేస్తున్నట్లు అనుమానం ఉందన్నారు ప్రజలు వ్యతిరేకించిన ఆయా వార్డు కౌన్సిలర్లు వద్దని చెప్పినా తిరిగి తెలుకల వాణి చెరువు వద్ద డంపింగ్ యార్డ్ కోసం 36 లక్షలు తో రక్షణ గోడ నిర్మించడానికి చర్యలు తీసుకోవడం సరికాదని అన్నారు ఇది ప్రజల ఆరోగ్యంపై అధికారులకు ఉన్న శ్రద్ధ ఎలాంటిదో తెలుస్తుందని అన్నారు సభ్యులు కొత్త ట్రాక్టర్ కొనుగోలు చేయమని చెప్తున్నా ఇష్టానుసారంగా పాత ట్రాక్టర్లను అద్దెకు తీసుకువచ్చి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు ప్రతి నెల వివిధ రకాల సామాగ్రి పేరుతో కొనుగోలు చేసేందుకు లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు సభ్యులు ప్రశ్నలు అడిగితే అధికారులు నవ్వుతున్నారని ఇది ఏమైనా లాఫింగ్ క్లబ్ లేక పాలకవర్గ సమావేశమా అధికారులే తేల్చాలని సభ్యులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు నగర పంచాయతీకి సంబంధం లేనటువంటి ఇద్దరు వ్యక్తులు ఉద్యోగం చేస్తున్నట్టు బయట పెత్తనం చెలాయిస్తున్నారని సభ్యులు కిల్లారి మోహన్ రావు కోడెం విజయ్ కుమార్ సభ దృష్టికి తీసుకువచ్చారు ఏసీబీకి పట్టుబడిన కొనపల బద్రి తానే కీలకమంటూ పలువురు వద్ద వసూళ్లు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని దీనిపై వివరణ ఇవ్వాలని పట్టు పట్టారు వీరు ఉద్యోగులు కాకపోయినా రిజిస్టర్ లో పేరు ఎందుకు ఉందని ప్రతిరోజు సంతకాలు ఎలా పెడుతున్నారని కమిషనర్ రత్న రాజును ప్రశ్నించారు ఈ అంశంపై కమిషనర్ బదులిస్తూ ఇకనుంచి కార్యాలయానికి రానివ్వమని తెలిపారు వెంకటరాయుడు కోనేరు గట్టుపై పలువురు దాతలు ఇచ్చినటువంటి పైకంతో అభివృద్ధి పనులు జరిగాయని దానికి సంబంధించినటువంటి 64 వేల రూపాయలు బిల్లు పంచాయతీ నిధులను కేటాయించడం సమంజసం కాదని సభ్యులు అందరూ సమావేశంలో ప్రస్తావించారు ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా అధికారులు కాపాడాలని సూచించారు గత ఐదు ఏళ్లలో తన వార్డులో కనీస అభివృద్ధి పనులు జరగలేదని 14వ వార్డు కౌన్సిలర్ కద్రోతు లక్ష్మి సమావేశం దృష్టికి తీసుకువచ్చి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ కెరాజపురం వద్ద చెత్త కుప్పలు పేరుకు పోయాయని మూడవ వార్డు కౌన్సిలర్ నీలపు శ్రీనివాసరావు తెలిపారు మార్కెట్లో అపరిశుభ్రతకు కారణం అవుతున్న వ్యాపారుల నుంచి డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయకుండా నగర పంచాయతీ నిధుల నుంచి డస్ట్ బిన్నులను కొనుగోలు చేయడం ఎంతవరకు సమంజసం అని కౌన్సిలర్స్ మండిపడ్డారు నగర పంచాయతీ దుకాణాలను అతి తక్కువ ధరలకు అనుభవిస్తూ కోట్లకు పడగనెత్తినటువంటి వ్యాపారులు వారు సొంత నిధులతో

డస్ట్ బిన్నులను కొనుక్కోలేరా అని సభ్యులు ప్రశ్నించారు నగర పంచాయతీలో కార్యాలయంలో ఉన్నటువంటి పాత సీసీ కెమెరాలు ఏమి అయ్యాయని వాటి వివరాలను తెలిపిన తరువాతే కొత్త సీసీ కెమెరాలు కొనుగోలు చేయాలని సభ్యుడు కాంతారావు ప్రశ్నించారు పాత సీసీ కెమెరాలు ఎక్కడికి వెళ్లాయని దీనిపై అధికారులకు సైతం తెలియకపోవడం విడ్డూరంగా ఉందని సభ్యుడు వెలమల మన్మధరావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరే ఆ సీసీ కెమెరాలు కొనుగోలు చేయాలని కోరారు 9వ వార్డు సభ్యుడు పల్ల భాను బాబు నాకు తెలియకుండా మా వార్డు పరిధిలో వి ఎల్ టి సి ఎందుకు వేశారని సమావేశంలో ప్రశ్నించారు అందుకు కమిషనర్ బదిలిస్తూ వారికి పొజిషన్స్ ధృవపత్రాలు ఉన్నాయని వాటి ఆధారంగానే విఎల్టిసి వేయడం జరిగిందని బదులిచ్చారు పలు కీలక పదవులు చేపట్టి పాలకొండ అభివృద్ధికి పాటుపడిన స్వర్గీయ పాలవలస రాజశేఖరం విగ్రహం ఏర్పాటుకు నగర పంచాయతీ పరిధిలో స్థలాన్ని కేటాయించాలని వైసీపీకి చెందిన సభ్యులు కోరారు,ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని 20 వార్డుల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టేందుకు సభ ఆమోదించింది అనంతరము పలు అంశాలపై వాడి వేడిగా చర్చ జరిగింది ఈ సమావేశంలో ఆకుల కుమారు అడప బాబ్జి నాయుడు పడాల రాంబాబు కో ఆప్షన్ సభ్యులు కైలాష్ సాహు కే విజయ్ కుమార్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతోనే నేరాలు అదుపు సాధ్యం...

విశాలాంధ్ర-రుకురుపాం : పోలీస్, ఎక్సైజ్ మరియు ఫారెస్ట్ అధికారులు సమన్వయం తో పని చేస్తే నేరాలు అదుపు సులభతరం అవుతుందని తీర్మానించారు.గురువారం కురుపాం పోలీసు స్టేషన్ లో ఎల్విన్ పేట సర్కిల్ , చిన మెరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్లు కురుపాం ఎక్సైజ్ పోలీసులతో మరియు ఫారెస్ట్ అధికారులు తో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో సమిష్టి కృషితోనే నేరాలు అరికట్టగలమని ఒక కార్య చరణ చేసుకున్నారు పరస్పరం అన్ని శాఖల్లో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించుకుని గంజాయి,సారా,కలప అక్రమ రవాణా, మరియు వాడకాలను వివరించడానికి కలిసి పనిచేయడానికి కార్యచరణ సిద్ధం చేశారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు హరి, తిరుపతి రావు, ఫారెస్ట్ రేంజర్ గంగరాజు, మరియు ఎస్ఐలు, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో రోడ్డుపై నీరు దారి మళ్లింపు

వైసిపి పెదవలస గ్రామ కమిటీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు.

విశాలాంధ్ర-జికె వీధి : తుఫాను కారణంగా కొండ నుండి నీరు రోడ్డుపైకి రావడంతో వాహనదారుల, పాదసారులకు ఇబ్బందిగా మారాయి. పెదవలస లో బడ్డు మామిడి మద్దిల వీధి మధ్యలో రోడ్లు పై నీరు రావడంతో వాహనాలకు రాకపోకలకు, పాదసారులకు ఇబ్బందిగా ఉండడంతో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు తన సొంత ఖర్చులతో జెసిబి పెట్టి సైడ్ కాలువలు తీసి తద్వారా బయటికి నీరు పంపించడం జరిగిందని వారన్నారు.

తుఫాను బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కురుపాం : మొంథా తుఫాన్ కారణంగా మొండెంఖల్ పంచాయితీ గోర్జిపాడు గ్రామంలో కూలీలన ఇల్లు ను ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి గురువారం సాయంత్రం పరిశీలించారు.అనంతరం పునరావాస కేంద్రంలో ఉన్న కుటుంబాలకు 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తుఫాను వలన నష్టపోయిన వారినందరిని ఆదుకుందని ఎవరు అ ధైర్య పడవద్దని అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ కె. జయ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల సమస్యలపై మండల ప్రత్యేకాధికారి దృష్టి..

విశాలాంధ్ర-వై.రామవరం : మండల ప్రత్యేకాధికారి రంపచోడవరం పిహెచ్ఓ దయానంద లోతట్టు ప్రాంతాల సమస్యలపై దృష్టి సారించారు. గురువారం దారగడ్డ, గుర్తేడు, పాతకోట పంచాయితీలు సందర్శించారు. దారగడ్డలో సచివాలయం రికార్డులు పరిశీలించి,ప్రభుత్వ పథకాల అమలులో సిబ్బందికి సూచనలిచ్చారు.జాఫ్రా రైతులను గుర్తించి వారి తోడ్పాటు ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.గుర్తేడు పి హెచ్ సీ సందర్శించి అవసరాలను గుర్తించారు.పాతకోట లో పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గుర్తేడు దారగడ్డల మధ్య రహదారిలో తుపాను ప్రభావంతో విరిగిపడ్డ చెట్టు తొలగింపు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాపన్న దొర,ఏపీ ఓ స్వామి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర-పార్వతీపురం : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2025 లలో భాగంగా పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ జిల్లాఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి గురువారం సాయంత్రం పార్వతీపురం పట్టణం లోని లికలెక్టర్ ఆఫీస్ నుంచి ఆర్టిసి కాంప్లెక్స్ వరకు నడుచుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద మనవహరంగా ఏర్పడి, జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన అమరవీరుల చిత్రపటాలు కలిగిన బ్యానర్ వద్ద, జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు కొవ్వొత్తులను వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు ఆమర వీరులకు జోహార్ అంటూ నినాదాలతో ఆర్టిసి కూడలి జంక్షన్ ప్రాంగణం మారు మ్రోగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ దీపం తనని తానూ కాల్చుకుంటూ ఆరిపోతూ కూడా వెలుగునిస్తుందని, అదేవిధంగానే పోలీస్ అమరవీరుల త్యాగాలు కూడా. ప్రాణం పోతున్నా కూడా సమాజంలో వెలుగును నింపి అమరులైనారు. దీపపు కాంతి వలే అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు కావలసిన సేవలన్ని నిష్పాక్షపాతంగా వారికి అందిస్తామన్నారు. పోలీసుల యొక్క సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఆ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో ఎన్నో త్యాగాలు కూడా ఉంటాయి. 24/7 ప్రజా సేవ కోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలియజేసారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తమ వ్యక్తిగత జీవితాన్ని నిరంతరం త్యాగం చేస్తూ ప్రజా సేవలో ముందుంటారు ఈ క్రమంలో ఎంతోమంది పోలీసులు అమరులైనారు. ఈ విధంగా అమరులైన పోలీసులను, వారి సేవలను త్యాగాలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులు అర్పించడం మన నైతిక బాధ్యతని జిల్లా ఎస్పీ అన్నారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రమణమూర్తి, పార్వతీపురం పట్టణ సిఐ మురళీధర్, పార్వతీపురం రూరల్ సిఐ రంఘనాధం, ఎఆర్ ఆర్ఐ లు రాంబాబు,నాయుడు, శ్రీనివాస రావు, ఏఆర్ ఆర్ఎస్ఐ లు,ఎస్సైలు మరియు సిబ్బంది, పాటశాలల/కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై ఎస్సై అవగాహన

విశాలాంధ్ర-వీరఘట్టం : మండలంలోని చిట్టి పులి వలస గ్రామంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి కనుక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎవరు కూడా స్మార్ట్ ఫోన్ వాడేటప్పుడు అందునుండి వచ్చే మెసేజ్లను చూసి మోసపోవద్దని తెలిపారు. ఎవరికైనా ఫోన్ వచ్చి ఓటిపి చెప్పమని అడిగితే అటువంటివారిని నమ్మవద్దని సైబర్ నేరగాళ్లు తమ బ్యాంకు ఖాతాలో ఉన్నటువంటి డబ్బును ఖాళీ చేస్తారు. కనుక జాగ్రత్తగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురానకు శ్రీ సత్యసాయి జిల్లా ఏఎస్పీగా బదిలీ

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం సబ్ డివిజన్ ఏ ఎస్పీ అంకిత సురాన మహావీర్కు శ్రీసత్యసాయిజిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా ఎఫ్ఏసి బాధ్యతలు అప్పగిస్తూ డిజిపి ఉత్తర్వులు జారీచేశారు. ఆమె పార్వతీపురం జిల్లాలో మంచి అధికారిగా పేరుతెచ్చుకున్నారు.

తుఫాన్ బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం గొయిపాక పంచాయతీ పరిధిలోని టంకు గ్రామంలో మొంథా తుఫాన్ వలన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన ఇల్లు ను గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ & కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పరిశీలించారు. ప్రభుత్వం తరఫున బాధితులకు అండగా ఉంటామన్నారు. అలాగే పునరావాసం కల్పించిన గ్రామానికి చెందిన బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశారు. అలాగే పుసాబడి గ్రామంలో వర్షాలకు గోడకూలిన ఇంటిని పరిశీలించారు. వారికి ఆశ్రయం ఏర్పాటు చేయలని రెవిన్యూ సిబ్బందికి ఆదేశించారు. ఎమ్మెల్యే గారి వెంట మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ ఎంపీపీ తాడంగి లక్ష్మణ్ రావు, నాయకులు ధర్మరావు, దాసు, రమేష్, రామారావు, చిన్న, శరత్, ప్రసాద్, హితీష్, వెంకటరావు, సీతారాం, అనీష్, నాగమణి, జానకి, రాజేష్, మన్మధ, బాలు, ఎంపీడీఓ, ఎమ్మార్వో, ఎంఈఓ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం జిల్లాను ప్రకటించాలి: ఆదివాసీ పార్టీ



విశాలాంధ్ర-సీలేరు : రంప చోడవరం జిల్లాను ప్రకటించాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేస్తుందని, దానిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురయ్యే మండలాలతో కలిపి జిల్లా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని, చింతూరు, రంపచోడవరం, కెఆర్ పురం డివిజన్లు కలిపి రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా రంప చోడవరం, చింతూరు, కెఆర్.పురం డివిజన్ పరిధిలో గల ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను అనుగుణంగా రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఉన్న చింతూరు, రంపచోడవరం పరిధిలో గల చాలా గ్రామాలకు జిల్లా కేంద్రమైన పాడేరు దూరం కావడం కూడా ప్రజలు, అధికారులకు ఇబ్బందిగా ఉందని, రాజ్యాంగంలో గల 5వ షెడ్యూల్డ్ భూభాగాన్ని కలుపుతూ, పోలవరం ప్రాజెక్టు బాధితులను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబునాయుడు పేరు నిలిచి పోయే విధంగా రంపచోడవరం జిల్లాను ప్రకటించాలని ఆయన కోరారు.

పోలీసు అమరవీరుల త్యాగం మహోన్నతమైనది

విశాలాంధ్ర-కురుపాం : పోలీసు అమరవీరుల త్యాగం మహోన్నత మైనదని సిఐలు తిరుపతి రావు ,హరి అన్నారు. గురువారం సాయంత్రం పోలీస్ అమం వీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి ఆదేశాలు మేరకు కురుపాం రావాడ రోడ్డు జంక్షన్ నుంచి మెయిన్ రోడ్డు వరకు విద్యార్థులతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు నారాయణరావు, శివప్రసాద్, నీలకంఠరావు, ప్రశాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.